నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
11 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



# నిన్నొక మాట.. నేడొక మాట..?!

**నిన్న ఒక మాట.. నేడు మరో మాటా.. మంత్రిగా ఉండి డబ్బులు తీసుకున్నా.. నేడు పార్టీ ఫండ్ తీసుకోవడం తప్పా అనే మాట... కాంగ్రెస్ గెలుస్తుందని పందెం వేశానన్నారు.. నేడు గ్రేటర్‌లో బిఆర్ఎస్ గెలిచింది అంటున్నారు.. మాకు జగన్ అంటే ఇష్టం ఆయనకు కూడా మాపై అలాగే ఉండాలని కోరుకుంటా.. నేడు జగన్‌పై ప్రేమ.. నాకు 15 కోట్ల అప్పులున్నాయి.. టిడిపి, జనసేనకు నైతికతలేదు.. ఇలా రోజుకో మాటలెక్కన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు అధికార పార్టీలో గందరగోళాన్ని ప్రజల్లో సంచనాలను రేకెత్తిస్తున్నాయి.**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి రోజుకో మాటమార్చడం వైకాపాలో ఆయనకు ఉన్న స్థానాన్ని తెలియజేస్తుంది. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన ప్పటి నుంచి పలు మార్లు వైకాపా అధిష్టానంపై అనధికారికంగా అసంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చిన బాలినేని గత కొన్ని రోజులుగా చేస్తున్న వ్యాఖ్యలు ఆ పార్టీలో అతను పొసగలేకపోతున్నాడనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఆయన చేసిన వ్యాఖ్యలను ఇప్పుడు ఎల్లో మీడియా పేరిట నెట్టేసేందుకు ప్రయత్నాలు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల జరిగిన ఆడియో ఫంక్షన్‌లో ఆయన మంత్రిగా ఉన్నప్పుడు తాను డబ్బులు తీసుకున్నానని చెప్పి నేడు పార్టీ ఫండ్‌గా తీసుకోవడం తప్పా అనడం వెనుక వైకాపా అధిష్టానం నుంచి బాలినేని చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో విమర్శలు రావడంతోనే మాటమార్చారని స్పష్టమౌతుందని ప్రజలు అంటున్నారు. తాజాగా బాలినేని శనివారం చేసిన వ్యాఖ్యలపై కొత్త భాష్యం మొదలుపెట్టారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో 55 సీట్లు వస్తాయని పందెం కాసాను.. మళ్ళీ దానిని వెనక్కు తీసుకొన్నానని తెలిపారు. ఆ మాటలను ఎల్లో మీడియా వక్రీకరిస్తుందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌లో సెటిలర్స్ ఉన్న నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలించిందని,

మిగతా 3లో

- బాలినేని వ్యాఖ్యలు వైకాపాలో నిప్పులు
- బాలినేనికి బుద్ధి లేదని పంచ్ ప్రభాకర్ ఫైర్
- బెట్టింగ్ రాజాగా మారిన బాలినేని
- రెడ్డి అనే రెండు అక్షరాలతో జగన్‌తో బంధుత్వం ఉందంటూ కోతలు
- 25 వేల పట్టాలకు నిధులు వస్తే వెళ్ళిపోతాడు
- బాలినేనికి టిక్కెట్ రాదు
- జగన్‌మోహన్‌రెడ్డి కళ్లు తెరచి బాలినేనిపై వేటు వేయాలి
- బాలినేనిపై పంచ్ ప్రభాకర్ భారీ పంచ్‌లు

## విద్యుత్తు ఛార్జీల పేరుతో సంక్షేమ పథకాలు కట్

**బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీలో ఎమ్మెల్యే స్వామి**



7లో...

## ప్రజాకంటక పాలనకు త్వరలోనే చరమగీతం

**దెబ్బతిన్న పంటను పరిశీలించిన ఎమ్మెల్యే గొట్టిపాటి**



6లో...

## ఏపీలో గిరిజన తెగల అభివృద్ధి పథకాల అమలుకు చర్యలేవి: ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన తెగల అభివృద్ధి పథకాల అమలుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. గిరిజన తెగల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్రం అమలుచేస్తు 'వన్ బంధు కళ్యాణ్ యోజన పథకం' కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలు, వాటి ప్రస్తుత స్థితి గురించి పార్లమెంటు సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయక మంత్రి రేణుక సింగ్ సరుత వివరణ ఇచ్చారు. దేశంలో గిరిజన తెగల, ప్రాంతాల అభివృద్ధి, వారి సంక్షేమం కొరకు ప్రధానంగా విధ్య జీవనోపాధి కల్పనకు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ అమలు చేయుచున్న 'వన్ బంధు కళ్యాణ్ యోజన' పథకం కింద పలు పథకాలు వున్నాయని, ఈ పథకం కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో 2021-22 నుండి 2025-26 వరకు అమలు జరుపబడునని తెలిపారు. ఈ పథకంలో 5 భాగాలు వున్నాయని, (1) ప్రధాన్ మంత్రి ఆది ఆదర్శ్



గ్రామ్ యోజన భాగం క్రింద వున్న 8 గిరిజన అభివృద్ధి రంగాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రతిపాదనలు రాలేదని, (2) 2022-23 లో దుర్భలమైన గిరిజన సమూహాల అభివృద్ధి భాగం కింద రూ.1,645 లక్షలు, (3) గిరిజన పరిశోధనా సంస్థల మద్దతు భాగం క్రింద రూ. 219 లక్షలు, (4) ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ (10 తరగతుల లోపు) భాగం క్రింద రూ.3,793 లక్షలు (5) పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ (10 తరగతుల పైన) భాగం కింద రూ.6,414 లక్షల నిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విడుదల చేయబడ్డాయని కేంద్రమంత్రి తెలియజేశారని మాగుంట కార్యాలయం ప్రతినిధి ప్రకటన ద్వారా తెలియజేశారు.

## కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

**బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి - వీడియో కాన్ఫరెన్స్‌లో రేంజ్ ఐజి పి.పాల్‌రాజు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుంటూరు రేంజ్ పరిధిలోని నమోదైన గ్రేవ్, రౌడీ షీట్స్, పీడీ యాక్టు, ఎన్‌బిడబ్ల్యు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, రోడ్ ఆక్సిడెంట్ కేసులపై ఇతర అంశాలపై గుంటూరు రేంజ్ పోలీసు అధికారులతో గుంటూరు రేంజ్ ఐజీపి పాల్‌రాజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో నమోదైన పలు కేసుల దర్యాప్తు స్థితిగతులు, పురోగతిపై ఆరా తీశా కేసులు



ఛేదింపునకు పలు చేశారు. విచారణలో పెండింగ్ కేసులను తగ్గించాలని, తీవ్ర నేరాల షీట్స్‌లోని



వారిపై నిరంతర నిఘా ఉంచి, యాక్టీవ్‌గా ఉన్న వారిని బైండ్ ఓవర్

మిగతా 3లో

## బాపట్ల రూరల్ ఎస్సై కొండారెడ్డి పై ప్రయాణికుల ప్రశంసల జల్లు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: కేవలం శాంతి భద్రతల పరిరక్షణ కాదు, సామాజిక బాధ్యతలు సైతం నిర్వహిస్తామని రుజువు చేసి ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు బాపట్ల రూరల్ ఎస్సై వెంకట కొండారెడ్డి. బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ పర్యవేక్షణలో బాపట్ల రూరల్ ఎస్ఐ వేంకట కొండా రెడ్డి ఇమ్మడిశెట్టిపాలెం సూర్యలంక రోడ్ హై వే సబ్ వే దగ్గర ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్స్ నిర్మిస్తున్న సమ యంలో దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా అనేక చర్యలు తీసుకుం టున్న బాపట్ల పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు, స్పీడ్ బ్రేకర్స్ లాంటి ఏర్పాటు చర్యలు తీసుకొని దగ్గరుండి పర్యవేక్షిస్తున్న రూరల్ ఎస్సై కొండారెడ్డి పై రోడ్డుపై వెళ్తున్న పలు ప్రయాణికులు, ప్రజలు రూరల్ ఎస్సై తీసుకున్న చొరవకు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు.

## నిందితుడికి కఠిన శిక్ష అమలు చేయాలి: గుదే రాజారావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గంలోని ఐలాండ్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అవమానకరంగా ప్రవర్తించిన దుండగున్ని వెంటనే చట్ట ప్రకారం శిక్షించాలని రాబోయే రోజులు ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా అంబేద్కర్ విగ్రహాలు అవమానించే వ్యక్తులు కఠినమైన శిక్షలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని బాపట్ల అంబేద్కర్ సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ గుదే రాజారావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాల మహా నాడు అధికార ప్రతినిధి శీలం రోషన్ బాబు,కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి బాపట్ల జిల్లా కన్వీనర్ కోలా. శరత్ బాబు, జనసేన బాపట్ల మండల అధ్యక్షులు దాసరి ఏసు బాబు, దాసరి సుధాకర్ ,దాసరి రవి, మెరుగు మరియదాసు, కలంపురి రాజేష్,చేగుడి శశి బాబు,ప్యార్లి చందు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బైక్ ర్యాలీగా పురవీధులలో తిరుగుతూ అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

## మానవహక్కులతో సాధికారత



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: మానవ హక్కులు ప్రజలకు సాధికారతను ప్రసాదిస్తాయి. గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి దోహదపడతాయి. మానవులంతా సమానులే. పుట్టుకతో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందరికీ లభిస్తాయి. జాతి,మత,కుల, లింగ బేధాలు లేకుండా చట్టం ముందు అందరూ సమానులే. పుట్టుకను బట్టి ఎవరికి ప్రత్యేక హక్కులు లభించవు. అంతర్జాతీయంగా ఐక్యరాజ్యస మితి 1948 డిసెంబర్ 10న మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను విడుదల చేసింది. ఈ ప్రకటన ప్రకారం మానవులందరికీ సమాన గౌరవం, సమాన ప్రతిపత్తి లభిస్తాయి. వెట్టి చాకిరి, బానిసత్వం వంటి ఇతర వివక్షలకు గురవకుండా ఉండే హక్కు మానవులందరికీ ఉంది. 75 వ అంతర్జాతీయ మానవ హక్కు ల దినోత్సవం సందర్భంగా టౌన్ హాల్‌లో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, న్యూస్పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# యువకుల ప్రాణాలు కాపాడిన పోలీస్, గజ ఈతగాళ్లు



బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశమైన సూర్యలంక బీచ్ లో అలల తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోతున్న 20 సంవత్సరాల వయస్సు గల సుభాని, శివ అను ఇద్దరు యువకుల ప్రాణాలను డిసెంబర్ 10న ఆదివారం సూర్యలంక అవుట్ పోస్ట్ లో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు వారి ప్రాణాలకు తెగించి కాపాడారు.వివరాలలోకి వెళితే గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో నివాసం వుండే షేక్.మౌలాలి కుమారుడు సుభాని, వేముల పాండు కుమారుడు శివలు బీటెక్ తృతీయ సంవత్సరం అభ్యసిస్తూ ఆదివారం సెలవు కావడంతో స్నేహితులతో పాటు సూర్యలంక సముద్ర తీరానికి వచ్చి మునుగుతుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద అలల తాకిడికి వారు ఇరువురు సముద్రంలోకి కొట్టుకుపోతుండడంతో సూర్యలంక ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్లు వెంటనే తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి వెళ్లి యువకుల ప్రాణాలు కాపాడి ఒడ్డుకు తీసుకొచ్చినారు. సూర్యలంక మెరైన్ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు, చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు యువకులకు కౌన్సిలింగ్ చేసి పంపించారు.తమ ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి యువకుల ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బంని, గజఈతగాళ్లను, యాత్రికుల రక్షణ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కు యువకుల స్నేహి తుల, బంధువులు, తోటి యాత్రికులు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ యాత్రికుల రక్షణ కొరకు సూర్యలంక సముద్ర తీరంలో పటిష్ఠ చర్యలు తీసుకున్నామన్నారు. సముద్రం తీరం వెంబడి గజ ఈతగాళ్లను నియమించడం జరిగిందన్నారు. తీరం వెంబడి పోలీస్ సిబ్బంది, మెరైన్ పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువకులు సముద్రంలో మునిగేటప్పుడు లోతుకి వెళ్లవద్దని, పోలీస్ శాఖ వారు సూచించిన నిర్దిష్ట లోతులో మాత్రమే మునగాలన్నారు. యాత్రికులు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ సూచనలు యాత్రికుల భద్రత, రక్షణ కొరకు సూచించబడినవని తెలిపారు. తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా యువకుడి ప్రాణాలను సూర్యలంక అవుట్ పోస్ట్ లో విధులు నిర్వహించే హెడ్ కానిస్టేబుల్ 3534 ఏమ్.పోతురా జు, మెరైన్ పోలీస్ సిబ్బంది నాగార్జున, సోమేశ్వరరావు, గజఈతగాళ్లు నాగేశ్వర రావు, సురేష్, అజయ్, సుబ్బారావు, కోటయ్యలను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఆర్మీ రిటైర్డ్ జనరల్ సుబ్బారావు కు సేవలతో ఘన సన్మానం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం (బాపట్ల జిల్లా త్రివిధ దళాల మాజీసైనికుల సంక్షేమ సంఘం). ఆర్మీ రిటైర్డ్ జనరల్ సుబ్బారావు కి బాపట్ల జిల్లా త్రివిధ దళ మాజీ సైనికులు ఘనంగా సన్మానించారు. ఫిబ్రవరి 1937 లో జన్మించి డిసెంబర్ 1956 నందు ఆర్మీ నందు ఆఫీసర్ హోదాలో చేరి 37 సంవత్సరాలు దేశ సేవ చేసి జనరల్ పదోన్నతితో ఫిబ్రవరి 1993 నందు పదవీ విరమణ పొందారు. పదవి కాలం లో అనేక నూతన విధివిధానాలతో అయన చేసిన సేవలలో అనేక మంది శిక్షణ పొంది దేశానికి అద్భుతమైన సేవలందిస్తున్నారు. నరాలశెట్టివారిపాలెం లో మాజీసైనికుల కార్యాలయం నందు విచ్చేసిన ఆయనకు వర ప్రసాద్ స్పర్శ్, ఈసిహెచ్ఎస్ మరియు ఐరిస్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సేవలందించి శాలువా మరియు మొమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఆపత్కాలబంధువు అనే బిరుదును మరల ఉచ్చరిస్తూ వర ప్రసాద్ ను ముల్టీటాలెంటెడ్ పర్సన్ అని వివరిస్తూ రాష్ట్ర పరంగా జిల్లా మాజీసైనికుల సంక్షేమ సంఘం వారు 487 మందితో అందిస్తున్న సేవలను కొనియాడుతూ ఇంకా అభివృద్ధి చెందాలని అభినందించారు. ముఖ్యకార్యదర్శి షేక్ కాలేషా, సభ్యులు కాటి ఆదాం, కోటేశ్వర రావు, ఐజాక్, శివ నాగేశ్వర రావు మొదలగువారు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితుల సాయం కోత విధిస్తున్న డీలర్: జెల్ది భాగ్య శ్రీధర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా గత వారం రోజులుగా కురిసిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా రైతులు, వ్యవసాయ కూలీలు,కౌలు రైతుల లక్షలాది ఎకరాల పంటల నష్టం వాటిల్లింది. గ్రామీణ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాల్లో ఇల్లు నీట మునిగాయి,నీట మునిగిన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా 25 కేజీల బియ్యం,ఒక్క కేజీ కందిపప్పు, పామాయిల్ ప్యాకెట్, ఉల్లిగడ్డలు,దుంపలు ఇస్తున్నారని అవి కూడా అరకుర సహాయం మాత్రమేనని ఆ సహయని పంపిణీ చేయమని పిడిఎస్ డీలర్లకు అప్పచెప్తే ఆ సరుకులు కొందరికి మాత్రమే ఇస్తున్నారని బాపట్ల పట్టణంలో ప్రముఖ పేరు మోసిన డీలర్ ఆంజనేయులు ఉచితంగా పంపిణీ చేయమన్న సరుకులు పక్కదారి పట్టిస్తున్నారు దీనిపై అధికారుల పర్యవేక్షణ లేనందున వారి ఆటలు సాగుతున్నాయి అని సిపిఐ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ అన్నారు. తుఫాను కారణంగా వారాల తరబడి పంట పొలాలు నీట మునిగి లక్షల్లో పెట్టుబడు లు అర్జించి ఇబ్బందుల్లో ఉన్న రైతును ఆదుకో వాల్సిన ప్రభుత్వం, అధికారులు కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు చేతివాటం ప్రదర్శిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని శ్రీధర్ తెలిపారు.కావున సమగ్ర విచారణ జరిపి వెంటనే డీలర్ ను తొలగించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. సిపిఐ పార్టీ సూచనల మేరకు గ్రామీణ ఉపాధి హామీ పథకం 200 రోజుల పని రోజుకి 600 కూలి పట్టణంలో కూడా అమలు చేసి పట్టణ ప్రాంత పేద ప్రజలను కూడా ఆదుకోవాలని శ్రీధర్ డిమాండ్ చేశారు.

## 'రూ. 12,44,000 విద్యా పురస్కారాలు అందించడం అభినందనీయం'



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ కాపు వన సమారాధన కార్యక్రమం బాపట్ల కాపు సేవా సంఘం వారి ఆధ్వర్యంలో సూర్యలంక సముద్ర తీరా న గల జీడిమామిడి తోట లో అత్యంత వభవంగా జరపబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరాల శెట్టి ప్రకాష్, బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు, సీనియర్ కాపు నాయకులు అంబటి మురళి, మాజీ మున్సిపల్ చైర్మన్ జిట్టా ప్రమీల రాణి, సీనియర్ మహిళా కాపు నాయకురాలు గుంటుపల్లి తులసి కుమారి, దమ్మనవారిపాలెం సర్పంచ్ వేంకటేశ్వరమ్మ సహా కాపు సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ కార్తీక మాసం లో వన సమారాధనలు పెట్టు కోవటం సహజం అని, అయితే రాష్ట్ర చరిత్ర లోనే ఎక్కడ లేని విధంగా పేద విద్యా ర్థుల ను ప్రోత్సహించటం కోసం పెద్ద ఎత్తున విద్యాపు రస్కారాలు(రూ..12,44,000/-) కూడా అందించటం చాలా గొప్ప విషయం అని కొనియా డారు. బాపట్ల కాపు జాతి కి అన్ని విషయాలలోనూ అండ దండ గా ఉంటున్న అన్నం సతీష్ ప్రభాకర్ కి అదేవిధంగా ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేశారు. ఇంకో కులాన్నో మతాన్నో లేక ఇంకో జాతి నో కించ పరచకుండా ఎవరి కులం గురించి వాళ్ళు గొప్పగా చెప్పుకొనీ మన కులం తో పాటు సాటి కులాల వారుకుడా బాగుండాలి అని కోరుకోవటం లో తప్పు లేదు అని తెలియజేశారు. బాపట్ల మున్సిపాలిటీ ఏర్పడిన దగ్గర నుండి ఎంతో మంది కాపు జాతి నాయకులు మున్సిపల్ చైర్మన్‌లుగా చేసి బాపట్ల పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు అని, అదేవిధంగా డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్ల మరియు అన్నం సతీష్ ప్రభాకర్ కూడా బాపట్ల నియోజక అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారు . కార్యక్రమంలో కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు, కాపు పెద్దలు పర్వత రెడ్డి భాస్కరరావు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, కారుమురి అంజనేష్ మరియు కాపు సంఘీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి దైవభక్తి కలిగి ఉండాలి



చుండూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: సమాజంలోని రుగ్మతలు దరిచేరకుండా ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ ప్యోలీట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.ఆదివారం చుండూరు మండలం దుండిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వనసమా రాధన మహోత్సవానికి ఆనందబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండా లని,రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల సమైక్య ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆయన పూజ లు నిర్వహించారు.జరిగిన వనసమా రాధ నలో ఆయన పాల్గొన్నారు.ఈయన వెంట చుండూరు మండల పార్టీ నాయ కులు అభిమానులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బాల కోటేశ్వర స్వామికి బిల్వదళాభిషేకం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: కార్తీక మాసం పూజల్లో భాగంగా ఆదివారం స్థానిక సంత బజారులో గల శ్రీ బాల త్రిపుర సుందరి శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివుడుకు ఇష్టమైన అభిషేకాలలో ప్రాముఖ్యత కలిగిన అభిషేకం బిల్వదళాభిషేకం ఆలయ ప్రధాన అర్చకులు శేషు శర్మ, రఘునాథ శర్మ లు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నిన్నొక మాట.. నేడొక మాట

**మొదటి పేజీ తరువాయి**

అదే కాంగ్రెస్ గెలిస్తే ఇక్కడ టీడీపీ వాళ్ళు ఇప్పటికీ సంబరాలు చేసుకొనేవాళ్లు.. గ్రేటర్ హైదరాబాదులో తెలుగుదేశం అడ్రస్ లేకుండా పోయింది. తెలంగాణలో చంద్రబాబు కాంగ్రెస్‌కి సపోర్ట్.. పవన్ కళ్యాణ్ బిజేపికి మద్దతు ఆంధ్రలో పవన్ కళ్యాణ్ చంద్రబాబు కలసి పోటీనా.. వీళ్లకు నైతికత లేదన్నారు. వీళ్ల అనైతిక పొత్తులపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తాను మినిస్టర్‌గా ఉంటే డబ్బులు తీసుకొన్నానని అన్నా... పార్టీకి ఫండ్ ఇస్తే తీసుకోవడం తప్పా అని కొత్త భాష్యం చెప్పారు. ఇందిరా గాంధీ పెట్టిన ల్యాండ్ సీలింగ్‌లో మాది ఎంత భూమి ప్రజలకు ఇచ్చామో జిల్లా ప్రజలకు తెలుసు. నా దగ్గర పది రూపాయాలు ఉంటే ఇరవై రూపాయాలు అప్పు తెచ్చి ప్రజలకు ఇస్తా .. నా చిన్నతనం నుండి ఇలానే చేస్తా.. నాకు పదిహేను కోట్లు అప్పు ఉంది. అదీ టిడిపి నాయకుల వద్దనే తీసుకొన్నా.. అదీ వాళ్లకు తెలిసి కూడా నా మీద అబద్దాలా.. నిన్న బాపట్లకు సీఎం వస్తే అసత్యాలు ప్రచారాలు... చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు సైకిల్‌పై వచ్చి పరామర్శించాడా తుపాకు సంభందించి సీఎం ముందుగానే సమాచారం ఇచ్చి ప్రజలను అప్రమత్తం చేశాడని, కాబట్టే ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది.. అందుకే ఇప్పుడు ఈ శిక్ష. అధికారంలో ఉన్నాం నిర్లక్ష్యం వద్దని హెచ్చ రించా దానిని ఏదో జరిగిందని ప్రచారం మంచిది కాదన్నారు. 2024లో అత్యధిక మెజారిటీతో గెలుస్తా. మరలా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ఘంటాపథంగా చెబుతున్నా.. గెలుపు గుర్రాలకే టిక్కెట్ ఇస్తే అన్ని సీట్లలో గెలిచి చూపిస్తామని పేర్కొన్నారు.

**బుద్దిలేదంటూ పంచ్ ప్రభాకర్ ఫైర్**

జగన్‌మోహన్‌రెడ్డికి బంధువని చెప్పుకుంటూ రెడ్డి అనే రెండు అక్షరాలతో ప్రతిసారి వైఎస్సార్ పార్టీని తన చేతగాని తనంతో పార్టీని బొందపెడుతూ గాలి వలన వీచిన వ్యక్తి బాలినేని శ్రీనివాసరెడ్డి అని పంచ్ ప్రభాకర్ తీవ్రస్థాయిలో అభ్యంతరకమైన మాటలతో విరుచుకుపడ్డాడు. విందులకు విలాసాలకు, గుర్రపు పందేలకు, బెట్టింగ్‌లకు అలవాటుపడిన వ్యక్తి రాజకీయాల్లో ఎందుకు అని బాలినేనిని ప్రశ్నించారు. గెలిచిన తరువాత బంధుత్వాన్ని, క్యాష్‌ను పట్టుకొని రష్యా, చెన్నైకు వెళ్లి సంబరాలు చేయడం చనువుందని జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యామిలీ పేరుతో మసలు తున్నావు. రాజకీయాలను బెడ్‌రూమ్‌ల లో చేస్తాడని నేను అందరికీ చాలా క్లోజ్ ప్రచారం చేసుకుంటున్నాడు. బాలినేని అనే వ్యక్తి డిసెంబర్‌లో వెళ్లిపోతాడని చెప్పాను. మనం ఓడిపోతే పరిస్థితి ఏంటని కార్యకర్తలను భయపెట్టాడు. పక్క రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే బిఆర్ఎస్ ఓడిపోతుందని 50 లక్షలు బెట్టింగ్ కట్టాడు. కుమారుడు గెలుస్తుందన్నాడు ఇది కదా తండ్రి కొడుకుల యవ్వారం అని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి మీకు టిక్కెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా 50 నుంచి 80 మందికి టిక్కెట్లు ఉండవు. అది నిజమైతే బాలినేనికి టిక్కెట్ ఉండదు ఒక వేళ టిక్కెట్ ఇస్తే బాలినేనికి వ్యతిరేకంగా పని చేస్తానన్నారు. పోరంబోకులతో జగన్‌మోహన్‌రెడ్డి వద్దకు వెళ్లాను. 25 వేల ఇళ్లపట్టాలకు డబ్బు వస్తే పార్టీలేదు నేను వెళ్లిపోతానని అంటున్నావని బాలినేనిపై పంచ్ ప్రభాకర్ ఫైర్ అయ్యారు. నీకు బుద్ధి జ్ఞానం ఉంటే పక్క రాష్ట్రాల రాజకీయాలు నీకు ఎందుకు, ఒక రాజకీయ పార్టీలో ఉండి బెట్టింగ్‌లు కట్టడం ఏమిటి, కుండా భాస్కర్‌రెడ్డి డబ్బులు పెట్టాడని అంటున్నావు. అంతకు 10 రెట్లు దోచుకుంటున్నారుగా అని ప్రశ్నించారు. బాలినేని బెట్టింగ్ రాజాలా మారిపోయాడు. టిడిపిలోకి వెళ్లిపోతాడు. నీ జీవితం బతుకు బండారం తెలివి తక్కువ తనం బుద్దిలేని బాలినేని అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జగన్‌మోహన్‌రెడ్డి కళ్లు తెరచి బాలినేనిపై వేటు వేయాలని తెలియజేశారు.

# కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి** చేయాలని, వారిలో పరివర్తన వచ్చే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని, రౌడీ షీటర్స్ వారి జీవన విధానం మరియు కార్యకలాపాల సమాచారం సేకరించాలని, షీట్స్‌లోని నిందితులకు తగిన శిక్షపడే విధంగా చూడాలని, రానున్న ఎన్నికలను దృష్టి పలు చర్యలు తీసుకోవాలని, మిస్సింగ్ కేసులో వ్యక్తులను త్వరితగతిన గుర్తించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై పి.డి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. దిశా యాప్ డౌన్ లోడ్ చేయించాలన్నారు. గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా కీలకమైన కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చూడాలని సూచించారు. రిసెప్షనిస్ట్ ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలన్నారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌లను ఆశ్రయించే బాధితులకు అండగా నిలవాలని, పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేలా మన విధులు ఉండాలని గుంటూరు రేంజ్ సూచించారు. జిల్లాలో శాంతి భద్రతలు, నమోదైన కేసులు, పెండింగ్ కేసులు, రౌడీ షీటర్స్ వివరాలను సబ్ డివిజన్ ప్రకారం వివరించి, పెండింగ్ కేసులు తగ్గించుటకు అధికారులతో సమీక్షలు నిర్వహించి, తీసుకుంటున్న ప్రణాళికలు, ముందస్తు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వివరించారు. ఈ వీడియో కాంఫరెన్సులో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్)యస్.వి. శ్రీధర్ రావు, డిఎస్‌బి డిఎస్పీ బి. మరియాదాసు, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ కృష్ణమూర్తి మృతి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని సమతానగర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ రాయిని కృష్ణమూర్తి (80) శనివారం రాత్రి అనారోగ్యం కారణంగా మృతిచెందారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బిఎన్ విజయ్ కుమార్ క్రిష్ణమూర్తి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కృష్ణమూర్తి అంత్యక్రియలు ఆయన స్వగ్రామం చీమకుర్తి మండలం, గోనుగుంటలో ఆదివారం నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి, జనసేన, వైసిపి నాయకులు ఉన్నారు.

# పూనూరు గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులుగా సాంబశివరావు ఎన్నిక



యద్దనపూడి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పూనూరు గ్రామపార్టీ అధ్యక్ష,ప్రధాన కార్య దర్శులుగా సాంబశివరావు, మేకా జక్రయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీని తెదేపా బాపట్ల అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆమోదించినట్లు యద్దనపూడి మండల అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి తెలిపారు. ఉపాధ్యక్షులుగా గాండ్ల శివయ్య, బడుగు కోటయ్య, కార్యనిర్వాహక కార్యదర్శు లుగా మండవ వెంకటేశ్వర్లు, యలగాల పోతురాజు, కావూరి హనుమంతరావు, కార్యదర్శు లుగా గోరంట్ల లక్ష్మీనారాయణ, గంధం ఏసోబు, మూడవత్ శ్రీను నాయక్, బేతపూడి సైమన్, గన్నమనేని లింగారావు, కార్యవర్గ సభ్యులుగా గంటినపల్లి ఇజ్రాయేల్, మొద్దు లాజరు, తెలగతోటి సిలువ రాజు, బొల్లా అశోక్, పల్లపు పున్నయ్య, పఠాన్ అక్బర్ ఖాన్, బోయపాటి వెంకటరావు, కొర్రపాటి సాంబశివరావు, నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించాలన్నారు. పార్టీ పూర్వవైభవానికి నూతన కమిటీ కృషి చేయాలన్నారు. అందరి సమన్వ యంతో పార్టీ అధికారం లక్ష్యంగా పని చేయా లన్నారు. పార్టీ కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూఅండగా నిలవాలన్నారు.

**తెలుగు రైతు నియోజకవర్గ కమిటీ...**

తెలుగు రైతు నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా పూనూరుకు చెందిన బత్తుల రాము, కార్యనిర్వాక కార్యదర్శిగా ఈదల రవి కుమార్ నియమిం చారు. అలాగే తెలుగు రైతు మండల ఉపాధ్య క్షుడిగా వీరపనేని వాసులను నియమించినట్లు తెలిపారు.

# మాదిగల ఆత్మహత్య ప్రయత్నానికి కారకులైన ఎస్ఐ, సిఐలను అరెస్ట్ చెయ్యాలి

**- మాదిగ సంక్షేమ నేత సృజన్ మాదిగ డిమాండ్ -**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో ఎసై రాజేష్ సిఐ మారుతీ కృష్ణలచే అవమాంనిచబడి ఆత్మహత్య ప్రయత్నం చేసిన ఏసుపోగు మోజేష్ ఘటనలో ఎసై సిఐలను ఎస్సీ ఎస్టీ యాక్ట్ ప్రకారం అరెస్ట్ చెయ్యాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సృజన్ మాదిగ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మానవహక్కుల సందర్భంగా జరిగిన సమావేశంలో సృజన్ మాదిగ మాట్లాడుతూ మాదిగలు మనుషులు కార మాదిగలపై పోలీస్‌లు దాడి చేస్తే కేసులు పెట్టారా అని ప్రశ్నించారు. ఎటువంటి కేసులు నేర చర్యలు లేని ఏసుపోగు మోజేష్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి యర్రగొండపాలెం ఎసై రాజేష్ సిఐ మారుతీ కృష్ణలు పోలీస్ కోటింగ్ ఇచ్చి చిత్ర హింసలకు గురి చేసి అవమానించడం అన్యాయం అన్నారు. క్రైస్తవ మత బోధకుడు ఐనా మోజేష్ తండ్రి ని పోలీస్ స్టేషన్లో దొంగ పాస్టర్ అంటూ దుర్భషలాడటం అవమానించడం సరికాదన్నారు. గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాదిగ యువకుడు ఏసుపోగు మోజేష్‌ను పరామర్శించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సృజన్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు చప్పిడి వెంగలరావు, ఇతర సంఘాల నాయుకులు బాలాజీ, కన్నా, ఏసోబు, ఏరిచర్ల రమేష్, తదితరులు ఉన్నారు.

# కిడ్నీలో రాళ్లు ఎందుకు వస్తాయి?




మన శరీరంలో మూత్రపిండాలు కీలకమైన విధులు నిర్వహిస్తూ ఆరోగ్యాన్ని కాపాడేందుకు దోహద పడతాయి. చిక్కుడు గింజ ఆకారంలో ఉండే మూత్రపిండాలు రోజుకు నీరు, రక్తంతో కలిపి 600వందల నుంచి 700 వందల లీటర్ల ద్రవాలను వడపోస్తూ ఉంటాయి. ఈ ప్రక్రియంలో వ్యర్థ పదార్థాలను వేరుచేసి విసర్జించేలా చేస్తాయి. మదుమేహం ఉన్న వారిలో ఈ పరిణామం మరింత ఎక్కువగా ఉంట ంది. రక్తంలో కాల్షియం, పాస్పేట్లు, ఆక్సిలేట్లు, మేగ్నిషి యం, యూరియా వంటివి అవసరానికి మించి ఉంటే అవి చిన్న చిన్న స్పటికాలుగా మారుతాయి. ఇలాంటప్పుడు స్పటి కాలు కలిసి రాయిగా మారే అవకాశం ఉంటుంది. కొందరి లో విటమిన్ ఏ, డిలు ఎక్కువగా ఉన్నా విటమిన్ బి కాంప్లెక్స తక్కువగా ఉన్నా రాళ్ళు ఏర్పడుతుం టాయి. రాళ్ళు ఏర్పడటానికి యూరిక్ ఆసిడ్ ఒక బలమైన కారణంగా చెప్పవచ్చు. థైరాయిడ్ సమస్య కారణంగా వేసుకునే మందులు, గ్యాస్ట్రిక్ సమస్యల కారణంగా తీసుకునే తీసుకునే ద్రవాలు కూడా రాళ్ళు తయారు కావడానికి కారణాలుగా చెప్పవచ్చు.

దాదాపు 10శాతం రాళ్ళు దీర్ఘకాలిక సమస్యల కారణంగా ఏళ్ళ తరబడి తీసుకునే మందుల వల్లే ఏర్పడతాయి. మద్యపానం చేసే వారిలోనూ ఈ సమస్య అత్యధికంగా కనపడు తుంది. వీటన్నింటితో పాటు అవసరానికి సరిపడా నీటిని తీసుకోక పోవడం మరో ప్రదాన కారణంగా చెప్పవచ్చు. తీసుకునే ఆహారంలో కూడా రసాలు, పులుసులూ ఇవేమి లేకుండా ఘనాహారమే తీసుకునే వారిలో కూడా ఎక్కువ మంది ఈ సమస్యకు లోనవుతుంటారు. నీటిని ఎక్కువగా తీసుకోవడంతో పాటు పళ్ళ రసాలు తీసుకునే వారిలో చిన్న చిన్న స్పటికాలు, వ్యర్థపదార్థాలు సులువుగా కొట్టుకుపోతాయి. కిడ్నీలో రాళ్ళు ఏర్పడే సమస్య 20ఏళ్ళ వయస్సు నుంచి 60 ఏళ్ళ దాకా ఉంటుంది. 30నుంచి 40 ఏళ్ళ వయస్సు వారిలోనే ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. వీరిలో ఎక్కు వగా పురుషులే ఉండటం గమనార్హం. కిడ్నీలో రాళ్ళు అంత స్వల్ప వ్యవధిలో తయారు కావు. ముందు అతి సూక్ష్మమైన స్పటికాలు తయారవుతూ ఉంటాయి. అలా కొన్నేళ్ళు గడచిన తరువాతే ఆ స్పటికాలన్నీ కలిసి ఒక రాయిగా మారతాయి. స్పటికాలుగా ఉన్నప్పుడే స్కానింగ్ పరీక్షలతో సమస్యను గుర్తిస్తే స్పటికాలు రాళ్ళుగా మారకుండా అరి కట్టేందుకు అవకాశం ఉంటుంది. అయితే మూత్ర పిండాల్లో రాయి తయారవుతున్న సమయంలో ఎలాంటి బాధా ఉండదు. తయారైన రాయి మూత్రనాళం ద్వారా బయటికి రాబోతున్న సమయంలో మాత్రమే నొప్పి వస్తుంది. వెన్ను భాగంలో మొదలయ్యే ఈ నొప్పి మామూలు గానే కొన్ని సార్లు తీవ్రంగానూ ఉంటుంది. కొన్ని సార్లు కూర్చోవడం, పడుకోవడం కూడా దుర్భరంగా మారుతుంది. మూత్రనాళం గుండా బయటకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో సన్నగా ఉన్న నాళంలో ఇరుక్కుపోవడం వల్ల బయటకు రాలేక రాపిడిలో నొప్పి వస్తుంది. కొన్ని సార్లు మూత్రపిండం నుంచి రాళ్ళు చిన్న చిన్నవిగా ఉన్నప్పుడు మూత్రాశయంలోకి చేరతాయి. అక్కడికి చేరగానే మరింత పెరుగుతాయి. అక్కడినుంచి మూత్రనాళంలోకి వెళ్ళగానే తిరిగి నొప్పి ప్రారంభమవుతుంది.

ఇలాంటప్పుడు అల్ట్రాసౌండ్, సిటి స్కాన్‌ల ఆధారంగా శస్త్రచికిత్స అవసరమా లేదా అనే విషయాన్ని డాక్టర్లు నిర్ధారిస్తారు. రాళ్ళు ఉన్న ప్రతీ ఒక్కరికి శస్త్రచికిత్స అవసరమా అంటే అవసరం లేదనే చెప్పవచ్చు. ఈ సమస్యను శాశ్వతంగా నివారించేందుకు మందులతోనే కాదు ఆహారంలో చేసే మార్పులతో పాటు నీటికి ఎక్కువగా తీసుకో వడం, పరిశుభ్రమైన నీటిని తీసు కోవడం చాలా ముఖ్యం.

# సూర్యలంక కార్తీక మాసం స్నానమాచరించు భక్తులకు ప్రసాద వితరణ

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్ని దానాల్లో కెల్ల అన్నదానం మిన్న భక్తుల ఆకలని తీరు స్తున్న అఖండ ఫౌండేషన్ అధ్యక్షు లు విన్నకోట సురేష్ ని అభినందించిన ఎమ్మెల్యే కోన రఘుపతి ఆకలి అనే పిలుపు వినపించగానే ఆపన్నహస్తమై అన్నం ముద్దవుతున్న అఖండ ఫౌండేషన్ సముద్ర తీరాన మరోసారి మహాన్నదానం తలపెట్టింది. సేవా మార్గమే లక్ష్యంగా ఎంచుకున్న ఫౌండేషన్ ఆదివారం ఎగసి పడే కడలి కెరటాలతో పోటీ పడుతూ తన దాతృత్వాన్ని చాటుకుంది. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ సేవా గుణంతో, ఎందరో మహాను భావు ల అండదండలతో పేదల పక్షాన నిలు స్తున్న ఫౌండేషన్ అనితర కార్య క్రమాల



ను బాపట్ల శాసనసభ్యులు కోన రఘు పతి కొనియాడారు.బాపట్ల సూర్య లంక సముద్ర తీరంలో కార్తీక మాసం సంద ర్భంగా అఖండ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్ర మం ఆదివారం నిర్వ హించారు ఈ కార్యక్రమంలో 6000 మంది భక్తుల కు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి విచ్చేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూబీ ముందుగా కార్తీక మాసం సందర్భంగా శివ భక్తులకు పుణ్యస్నానాలు ఆచరించు భక్తులం దరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్తీక మాసంలో సముద్ర స్నానానికి ప్రత్యేకమైన విశిష్టత ఉందన్నారు. సూర్యలంక సముద్ర స్నానానికి విచ్చే యు భక్తులందరికీ అన్ని రకాలైన వస తులను ప్రభుత్వం తరఫున తీసుకో వాల్సిన జాగ్రత్తలు అన్ని తీసుకున్నా మ న్నారు. సముద్ర స్నానానికి విచ్చే భక్తుల ందరికీ అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన అఖండ ఫౌండేషన్ అధ్య క్షులు విన్నకో ట సురేష్ అలాగే వారి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో అఖండ ఫౌండేషన్ సెటిలర్ కళ్ళం హరినాద రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, చీమలదిన్నె నారాయణ, చేజర్ల సతీష్, ఆరుమళ్ళ సుధాకర్ రెడ్డి, గొర్ల ఆంజనేయ ప్రసాద్, వీరేష్, రామాం జనేయ కుమార్, వైసిపి నాయకులు నక్క వీరారెడ్డి, నాగరాజు, మామిడయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరెలు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం, పెరలి గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ దేవరంపాటి రాజా గారి కుమారుడు దేవరంపాటి ఎలియాజర్ గారి జ్ఞాపకార్థం నిరుపేద మహిళలకు బాపట్ల నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏపూరి భూపతిరావు ,నక్కల వెంకటస్వామి ,కాగిత విజయరాజు ,జోగి రాజేష్ ,సురేష్ ,పల్లం సరోజిని ,జీవన ,కావూరి శ్రీనివాసరెడ్డి తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కాపు సంఘం కార్తీక వన సమారాధన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల సూర్యలంక రోడ్డు అడవి పంచాయతీ జీడి మామిడి తోటలో ఘనంగా కాపు సంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహిం చారు. బాపట్ల కాపు సంక్షేమ సంఘం వారి కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, బాపట్ల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జిట్టా ప్రమీల రాణి, బాపట్ల వైఎస్ఆర్సిపి మాజీ పట్టణ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాష్ రావు, నల్లమోతు వారి పాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, వైయస్సార్సీపి నాయకుడు ఇనుపగొల్ల రంగారావు, అంబటి మురళీకృష్ణ, పర్వత రెడ్డి భాస్క రరావు తదితరులు వేదికకు అతిథులుగా హాజర య్యారు. ఈ కార్యక్రమానికి బాపట్ల పరిసర ప్రాంత కాపు సంఘం ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ంలో ఉత్తమ విద్యార్థులకు నగదు రూపంలో చేయూత అందించింది బాపట్ల కాపు సంగం.

## శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక సమారాధన

**-దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు**



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: శ్రీగాయత్రీ బ్రాహ్మణ సేవా సమితి,భట్టిప్రోలు వారి ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక సమారాధన కార్యక్రమం స్థానిక వేణుగోపాలస్వామి వారి దేవస్థాన ప్రాంగణములో నిర్వహించటం జరిగింది. ఉద యం ఏకాదశ రుద్రాభిషేకంను బ్రహ్మశ్రీ కాంతా రామ శర్మ చే నిర్వహించబడింది. వేణుగోపాలస్వామి వారికి సహస్ర నామార్చన మరియు అమ్మవారికి కుంకుమార్చన బ్రహ్మశ్రీ అగ్నిహోత్రం నరసింహ శ్రీనివాసుచే నిర్వహిం చటం జరిగింది.అనంతరం ఆధ్యాత్మిక ఉపాన్యాసములు ముద్దా లీలామ్మోహనారావు,దీవి వేంకట నరసింహాచా ర్యులు, కూచిభొట్ల శ్రీనివాసమూర్తి,కృష్ణ కిషోర్ చే ప్రవ చన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సమారా ధన కార్యక్రమం జరిగింది.భట్టిప్రోలు,కొల్లూరు, నగరం, చెరుకుపల్లి మండలాలలోని బ్రాహ్మణ కుటుంబాలు ఈ సమారాధనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు.అధ్యక్షులు శ్రీ భట్టిప్రోలు వెంకట సుబ్రహ్మ ణ్యశర్మ ,ఏ వి ఎల్ ఎన్ శర్మ,గంజాం రమేష్,కుటుంబ రావు,చావలి రాంబాబు,కొండముది షణ్ముఖ శర్మ, వాసు కిరణ్,దీవి శ్రీనివాసాచార్యులు, దివి శేషుబాబు,ఆమంచి సృజనకుమార్,భారతుల శ్రీధరశర్మ పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

అమృతలూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: లోక రక్షణార్థం మానవ రూపంలో జన్మించిన ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీ యమని,ఆయన చూపిన మార్గం అనుసరణీయమని గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ ఖైతేపల్లి షాలెంరాజు పేర్కొన్నారు, అమృతలూరు మండలంలోని మూల్పూరు గ్రామాల్లో లూథరన్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుక ల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాలేం రాజు మాట్లాడుతూ,శాంతి,సౌభాతృత్వాల మేలు కలయిక క్రైస్తవ మత ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ సందర్భం గా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు,స్టార్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చర్చి అభివృద్ధి నిమిత్తం



లక్ష 25వేలు సంఘ పెద్దలకు అందించారు.కార్యక్రమంలో ఆయా సంఘ పాస్టర్లు,గ్రేస్ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి, సంఘస్తులు,యూత్ సభ్యులు,గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు బందెల సురేష్,నల్లూరి రవి,పచ్చిగళ్ల అనిల్,ఎలిచర్ల సురేష్ దేవరకొండ నాని,కంచర్ల నాని తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభిస్తున్న మాజీ మంత్రి ఆనంద్ బాబు

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామంలో తెలుగు యువత మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయటం తో అభినందనీయమని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రం మైన కొల్లూరు లోని శ్రీ సీతారామ కళ్యాణ్ మండపంలో డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ ఆధ్వర్యంలో విజయవాడ హెల్ప్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును మాజీ మంత్రి నక్క ఆనందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కార్పొరేటర్ హస్పటల్లో వేలాది రూపా యలు డబ్బులు ఖర్చు అవుతాయని అయితే ఉచితంగా గుండెకి సంబంధించిన టెస్టులు ఉచితంగా చేయించు కోవటం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగప డుతుంద న్నారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ కార్డుతో విజ యవాడ హెల్ప్ హాస్పిటల్ నందు ఉచిత సర్జరీ సేవలు అందించబ డతాయన్నారు. అనంతరం మాజీ మంత్రి ఆనంద్‌బాబు ,



మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మైనేని ముర ళీకృష్ణ తదితరులు మెడికల్ చెక్ అప్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్ ,కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, కొల్లూరు పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ దూలపూడి కృష్ణ, కోగంటి శివ వెంకటేశ్వరరావు, గుత్తికొండ జ్ఞాననంద భగవాన్, ఈపూరు వాసు, కొల్లూరు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకు కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పటేల్ నగర్ ఆశా వర్కర్ యూనియన్ కార్యాలయంలో జరిగిన జిల్లా సమావే శంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కింద స్థాయి వరకు వెళ్లి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న ఆశా వర్కర్లు సమ స్యలును రాష్ట్రప్రభుత్వం పట్టించుకోవట్లేదని తీవ్రమైనటు వంటి పని ఒత్తిడి పెరుగుతూ అనేకచోట్ల ఆశావర్కర్లు అనా రోగ్యాలు పాలవుతున్నారు, కనీసవేతనాలు అమలు చేయ డం లేదు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుం డా 60 సంవత్సరాలు దాటిన తర్వాత వట్టి చేత్తో ఇళ్లకు పం పుతున్నారు, ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఎటువంటి ఇన్సూరెన్స్ ,ఎక్స్‌గ్రేషియా ఇవ్వటం లేదు,కుటుం బానికి భద్రత చూపించడం లేదు ,ఆశా వర్కర్లకు సెలవులు లేవు అనే నెపంతో కక్ష సాధింపుకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆశావర్కర్ల సమ స్యల పరిష్కారం కోరుతూ అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల దగ్గర డిసెంబర్ 14,15




తేదీల్లో వంటావార్పు ద్వారా ఆందో ళన చేయటానికి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బాపట్ల జిల్లాలో జరిగే కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ఆశా వర్కర్లు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా అధ్య క్షురాలు డి.ధనలక్ష్మి.ఈ సమావేశంలో ఆశావర్కర్ యూని యన్ నాయకులు వి.వెంకటేశ్వరమ్మ, వాణి, శాంతకు మారి, దుర్గ మరియు సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్. మజుం దార్ నాయకులు జె.శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ కాలనీలో కార్డాన్ అండ్ సెర్చ్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు టౌన్ అర్బన్ కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా 16 బైకులు రెండు ఆటోలకు సరైన లైసెన్సు పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో కంభం మండలం సిఐ గిద్దలూరు మండలం సిఐ దేవ ప్రభాకర్, ఆరు మండలాల ఎస్సైలు



పాల్గొన్నారు. అర్బన్ కాలనీలోని వాసులకు సీఐ దేవ ప్రభాకర్ పలు అంశాలపై సూచనలు ఇచ్చారు.

## తుఫాను బాధితులకు దుప్పట్లు, చీరలు పంపిణీ



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మూ డవ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ వాసుల కు తుఫాన్ కారణంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమము భారత సేవా శ్రమ సంఘం హైదరాబా ద్ వారి ఆధ్వర్యంలో మణీశ్వర్ ఆనంద్ స్వామీజీ చేతుల మీదుగా తుఫాను బాధితులకు ఆదివారం దుస్తులు అంద జేశారు. స్వామీజీ మాట్లాడుతూ తుఫాన్ బాధితు లకు నిరుపేదలకు మా ఆశ్ర మం ద్వారా చేయూత ఇస్తున్నామ న్నా రు. బాపట్ల మండలం కంకటపాలెం గ్రామం లో యానాదులకు దుస్తులు అం దజేశా రు. ఈ కార్యక్రమంలో సబ్బినేని కిషోర్, వడ్లమూడి వెంకటేశ్వరరావు, మద్దిబో యిన భవనారాయణ పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలకు పెద్ద పీట

**- ఎమెల్యే మద్దిశెట్టి**



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆరోగ్య సేవల కు పెద్ద పీట వేసిందని, ప్రజలు ఆరోగ్య ంను దృష్టిలో పెట్టుకొని పలు పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని దర్శి ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. అనారో గ్యంతో బాధ పడుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆదివారం ఎమెల్యే వేణుగోపాల్ అంద చేశారు. కట్టేకోట పద్మ రూ.3,40,000 లు, నంబూరి హంసలం రూ.3,50,000 లు, పాశం వెంకట లక్ష్మికి రూ.6,20, 000లు, మోదుళ్ల వెంకట సుబ్బారెడ్డికి రూ.6,50,000ల నగదు చెక్కులు ను అందచేశారు. ఈ కార్యక్రమంలో దర్శి ఎ.యం.సి చైర్మన్ మిల్లర్ బుజ్జి, దర్శి మండల కన్వీనర్ వెన్నపూస వెంకట రెడ్డి, టౌన్ అధ్యక్షులు కట్టేకోట హరీష్, కుమ్మిత అంజిరెడ్డి, ముండ్లమూరు యంపిపి సుంకర బ్రహ్మారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడిలో జడ్పి ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో జరిగిన అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. పట్టణం లోని బూచేపల్లి అభిమానులు అయ్యప్ప మాలధారణ చేసి 41రోజులు దీక్షలు చేపట్టి ఆదివారం ఇరుముడి కట్టించుకొని శబరిమలకు బయలు దేరి వెళుతున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి ఛైర్‌పర్సన్ పాల్గొన్నారు. స్వాము లకు ఇరుముడిలో జడ్పి ఛైర్‌పర్సన్ బిక్ష పెట్టారు. అనంతరం ఛైర్‌పర్సన్ వెంకాయమ్మను స్వాములు ఘనంగా సన్మానించారు.

## అపార్ట్మెంట్ వాచ్‌మెన్‌ల సమస్యలు పరిష్కరించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర అపార్ట్మెంట్ వాచ్మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలు ఎల్బీజీ భవన్‌లో చందలూరు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగి నది. అనంతరం వారు మాట్లాడుతూ ఒంగోలు నగర అపార్ట్మెంట్ వాచ్ మేన్ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటున్నాయని ఒంగోలు నగరంలో 473 అపా ర్ట్మెంట్స్ ఉన్నాయని, అపార్ట్మెంట్లో పనులు చేయడానికి అనేక ప్రాంతాల నుంచి వలసలు వచ్చి చాలీచాలని జీతాలతో బతుకుతున్నారని, ప్రభుత్వ పరంగా ఇంటి నివేశ స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని, గతంలో ఇంటి నీవే స్థలాల కొరకు అప్లికేషన్ పెట్టుకున్న ఇంతవరకు ఇవ్వలేదని, అపార్ట్మెంట్ వాచ్మెన్ వారికి లేబర్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రక్షణ చట్టం కల్పించాలని, నెలసరి వేతనాలు పెంచాలని, ఇంటి పని వార్లకు రోజువారి వేతనం పెంచాలని పొడి ఇస్త్రీ బట్టల ధరలు కూడా పెంచాలనివారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా రజక వృత్తిదారుల సంఘం అధ్యక్ష కార్యద ర్శులు టంగుటూరు రాము, రాయల మాలకొండయ్య, ఉపాధ్యక్షులు కోటేశ్వరావు డాక్టర్ కృష్ణయ్య, సహాయ కార్యదర్శి మంచికల పాటిశ్రీనివాసులు, అపార్ట్మెంట్ వాచ్మెన్ జిల్లాకమిటీ ప్రధాన కార్యదర్శి సొరగుడి శ్రీనివాసులు, కమిటీసభ్యులు కల్లగుంట శ్రీనివాసరావు, నాగేశ్వర నాయక్, మక్కెన అమరయ్య, కొండలు, శోభన్ బాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

## మస్తానయ్యకు ఘన సన్మానం



మార్కాపురం, మేజర్‌న్యూస్: శ్రీ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ 25వ వార్షికోత్సవ వేడుకలలో డాక్టర్ నందమూరి తారక రామారావు జాతీయ పురస్కార అవార్డు అందుకున్న సందర్భంగా టీడీపీ నాయకుడు డి.మస్తానయ్య అభినందన కార్యక్రమం ఏబీమ్ కాంపౌం డ్ లో ఆయన ఆఫీస్ నందు ఆదివారం సాయంత్రం జరిగింది. తన జీవితం ఉన్నంత వరకుతానూ తెలుగు దేశంలో ఉండి పార్టీ విజయానికి పాటు పడతా నన్నారు. ఒక బిసికి ఈ గౌరవం దక్కడం బిసిలకు గర్వకారణం అన్నారు. వాట్సప్ ద్వారా తన తాను చేస్తున్న కార్యక్ర మాలకు గుర్తింపుగా ఈ అవార్డ్ వైజాగ్ వారు ఇచ్చార న్నారు. ఈ కార్యక్రమంలో మస్తానయ్య అభిమానునులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# పట్టుదల వ్యక్తి ఎంపీపీ తాటికొండ శీను

- మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి
- సూపర్ డ్రైవ్ లాండ్రీ షాప్ ప్రారంభోత్సవం





తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఒంగోలులో భాగ్యనగర్ నాలుగో లైన్‌లో తాళ్లూరు మండలం ఎంపీపీ తాటికొండ శ్రీనివా సరావు సూపర్ డ్రైవ్ లాండ్రీ ప్రారం భించారు. ఒంగోలు శాసనసభ్యులు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అద్దంకి వైసిపి ఇన్చార్జ్ కృష్ణ చైతన్య సరస్వతి విద్యాసంస్థల అధి నేత ఏవి రమణారెడ్డి ముఖ్య అతిథు లుగా పాల్గొన్నారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మిషనరీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదల కలిగిన వ్యక్తి తాళ్లూరు ఎంపిపి తాటికొండ శ్రీనివా రావు అని అన్నారు. జిల్లాలో ఎక్కడ లేనివిధంగా ఒంగోలులో సూపర్ డ్రైవ్ లాండ్రీ పెట్టి ప్రజలకు అందుబాటులో ఉండి సేవ దృక్పథంతో ముందుకు వెళ్తున్న ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు అని అన్నారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ తాటికొండ శ్రీనివాసరావు వ్యాపార అభివృద్ధి చెందా లని ఆకాంక్షించారు. ఒక రైతు కుటుం బంలో పుట్టినటువంటి సామాన్య వ్యక్తి తాటికొండ శ్రీనివాసరావు ఎంపీపీ స్థాయి కి ఎదిగి ఆదివారం ఒంగోలులో సూపర్ డ్రైవ్ షాప్ పెట్టడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఆశీస్సు లతో చిన్న కుటుంబంలో నుంచి వచ్చి న వ్యక్తిని ఎంపీపీ అవకాశం ఇచ్చినం దుకు రుణపడి ఉన్నానని అన్నారు. కార్యక్రమంలో మండల ఇంఛార్జి మద్ది శెట్టి రవీంద్ర, జడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, వైస్ ఎంపీపీ మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, కోట రామి రెడ్డి, ఉప సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, పులి బ్రహ్మ రెడ్డి, కన్వీనర్ సుబ్బారెడ్డి, సర్పం చులు పోశం సుమలత శ్రీకాంత్ రెడ్డి, వలి, ఎం ఎల్‌ఓ బి.నాగమల్లేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## త్యాగరాజు వీణ నాదం కీర్తనలు వినిపించిన నాగలక్ష్మి, పద్మావతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: భక్తులు ఎవరైనా దేవాను దేవ తలకు కోరిన కోరికలు నెరవేరాలని మొక్కుకొని దేవతలను దర్శించుకుని వెళ్తుంటారు. తమకోరికలు నెరవేరిన వెంటనే ఆలయాలకు వచ్చి తమ వంతుగా సరస్వతీ మాత అనుగ్రహంతో తాము నేర్చుకున్న త్యాగరాయ కీర్తనలు వీణనాదంనాదంపై భక్తి పరవశంతో త్యాగరాయ కీర్తనలతో కూడిన భక్తి గీతాలు వీడానాదంపై మోగించి ఆలయానికి వచ్చిన భక్తులందరినీ నెల్లూరు పట్టణానికి చెందిన శ్రీకంఠం పద్మావతి అను మహిళలు తమ సంగీత వీణానాదంతో ఆకట్టుకున్నారు. ఈ మహిళలు ఇరువురు తాము నేర్చుకున్న వీణానాదంతో ఉమ్మడిరాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో భక్తి భావంతో త్యాగరాయ కీర్తనలు భక్తి పాటలు భక్తులను అలరింపజేసే విధంగా వీణానాదం మోగిస్తుంటారు. సంగీత పండితులచే ప్రశంసలు కూడా పొందామని ఈ కార్తీకమా సంలో ప్రసిద్ధిగాంచిన త్రిపురాంతకం క్షేత్రంలోని ఉభయ దేవాలయాల్లో అమ్మవారికి స్వామివారికి తమ గానాన్ని వీణా నాదం ద్వారా భక్తి రస గేయాలను ఆలపించి స్వామ వార్లకి చిరుకానుక సమర్పించేందుకు త్రిపురాంతకం వచ్చామని వారు తెలిపారు. ఇంతటి ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంలో అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవటం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఇలాంటి క్షేత్రాల్లో తమకిష్టమైన భక్తి పాటలు వీణానాదంతో మొక్కులు తీర్చుకుని వెళ్తున్నామని నాగలక్ష్మి, పద్మావతిలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## వైభవంగా పారాయణం



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో హనుమాన్ చాలీసా పారా యణం భక్తులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పట్టణంలో గల సువర్చాలా సమేత ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం భక్తులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. వివిధ రకాల పూల మాలతో స్వామి వారికి విశేషా అలంకరణ చేశారు. హనుమాన్ మాల దారణ చేసిన స్వాములు, భక్తులు 108సార్లు హనుమాన్ చాలీసా పారాయణం పఠనం చేశారు. అనంతరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.

## రెండు వాహనాలు ఢీ

### - డ్రైవర్‌కు గాయం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: అనం తపు రం అమరావతి ప్రధాన రహదారిపై ఎదు రు ఎదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నాయి. అందులో ఒక లారీ డ్రైవర్ కు కాల ఇరిగిన సంఘటన ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళితే పల్నాడు జిల్లా నరసరావుపేట నుండి ఆయిల్ లోడుతో వేగంగా వస్తున్న ఐచర్ లారీ మార్కాపురం వైపు నుండి వస్తున్న మరో లారీ ఎదురెదురుగా త్రిపురాంతకం మండలంలోని ప్రధాన హైవే రహదా రిలో ఢీకొన్నాయి. ఈ సంఘటనలో లారీ డ్రైవర్ ఒకరి కాలు విరిగింది సమాచారం అందిన వెంటనే 108 వాహనం వచ్చి డ్రైవర్‌కు ప్రథమ చికిత్స చేసి వైద్యశాల కు తరలించారు విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవానికి ఆర్థిక విరాళాలకై పిలుపు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆం ధ్ర రాష్ట్ర సమీకృత త్రివిధ దళాల మాజీసైని కుల కమిటీ ముఖ్యల యం 07 డిసెం బర్ 2023 నుండి ప్రారంభమైన సాయుధ దళాల పతాక దినోత్సవానికి అధిక విరాళాలివ్వండి అంటూ బాపట్ల జిల్లా పట్టణం 32 వ వార్డు నరాలశెట్టివారి పాలెం లో గల రాష్ట్ర త్రివిధ దళాల మాజీసైనికుల కమిటీ ముఖ్యలయం నందు చైర్మన్ రెడ్డి వర ప్రసాద్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. 1949 నుండి, దేశ గౌరవాన్ని కాపాడేందుకు మన సరిహద్దుల్లో ధైర్యంగా పోరాడిన అమరవీరులు మరియు యూనిఫాం ధరించిన వ్యక్తులను గౌరవించటానికి డిసెంబర్ 7వ తేదీని దేశవ్యాప్తంగా సాయుధ దళాల పతాక దినోత్స వంగా పాటిస్తున్నారు. దేశం కోసం ప్రాణాలర్పించడం కంటే గొప్ప కారణం మరొకటి ఉండదు. వివిధ యు ద్ధాలలో మరియు కొనసాగుతున్న సరిహద్దు ఉగ్రవాదం మరియు తిరుగుబాటును ఎదుర్కోవడంలో, మన సాయుధ దళాల సైనికులు తమ విలువైన ప్రాణాలను దేశ రక్షణ లో కోల్పోయారు, కోల్పోతూనే ఉన్నారు మరియు చాలా మంది జీవితకాలం వికలాంగులుగా మిగిలిపోతున్న వారి కుటుంబాలు పడే బాధలు తీర్చలేనివిగా ఉన్నాయని దుఃఖాన్ని వ్యక్తపరిచారు. వికలాంగులైన పురుషులు కుటుంబానికి భారంగా మారకుండా మరియు క్యాన్సర్, గుండె జబ్బులు మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ మొదలైన తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న మరియు అధిక చికిత్స ఖర్చు భరించలేని మాజీ సైనికులు ఉన్నారు. ఈ కారణాల వల్ల, దేశమం తటిలో సాయుధ దళాల జెండా దినోత్సవాన్ని పాటించటం ద్వారా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బంది చేసిన సేవలను స్మరించుకుంటారు. మన వీర అమరవీరులు మరియు వికలాంగ సిబ్బందిపై ఆధారపడిన వారి పునరావాసం మరియు సంక్షేమాన్ని నిర్ధారించడం మన దేశంలోని ప్రతి పౌరుడి సమిష్టి కర్తవ్యం. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి అత్యంత ఉదారంగా విరాళాలు అందించే అవకాశాన్ని జెండా దినోత్సవం అందిస్తుందని జ్ఞాపకం చేశారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి నిర్వహ ణకు కేంద్రీయ సైనిక్ బోర్డ్ బాధ్యత వహిస్తుంది. నిధి అనేది కేంద్రంలో గౌరవనీయమైన రక్షా మంత్రి మరి యు రాష్ట్ర / యూనియన్ టెరిటోరిస్ స్థాయిలో గౌరవ నీయమైన గవర్నర్ / లెఫ్టినెంట్ గవర్నర్ నేతృత్వంలోని మేనేజింగ్ కమిటీచే నిర్వహించబడు తుంది. భారత ప్రభుత్వ అత్యున్నత సంస్థ అయిన కేంద్రీయ సైనిక్ బోర్డ్, రాజ్య సైనిక్ బోర్డులు, మరియు జిలా సైనిక్ బోర్డులు, మాజీ సైనికులు మరియు వారిపై ఆధారపడిన వారి కోసం వివిధ సంక్షేమ మరియు పునరావాస పథకాలను రూపొందించి నిర్వహిస్తుంది. దేశవ్యాప్తంగా రాష్ట్ర రాజధానులు మరియు జిల్లా ప్రధాన కేంద్రాలలో సహ-ఉన్నది. ఈ సంక్షేమ పథకాలు ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్ నుండి నిధులు అందజేయబడతాయని వివరిం చారు,వికలాంగు లు,పింఛను పొందనివారు, వృద్ధులు వారి కుటుం బాలు, యుద్ధ వితంతువులు మరియు అనాథ పిల్లలకు సహాయం అందించడానికి కేంద్రం మరియు రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ చర్యలు సరిపోవు. అందువల్ల, వారికి సంరక్షణ, మద్దతు, పునరావాసం మరియు ఆర్థిక సహాయం అందించడంలో నిరాడంబరమైన మరియు స్వచ్ఛంద సహకారం అందించడం ప్రతి పౌరుడి యొక్క సమిష్టి బాధ్యత అవుతుంది. కావున రాష్ట్రం లో ఉన్న అన్నీ ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ఛానల్ వారు సాయుధ దళాల పతాక దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించుటలో కృషి చేయాలనీ వర ప్రసాద్ కోరారు. పూర్తి వివరాలకు రాష్ట్ర సమీకృత త్రివిధ దళ మాజీసైనికుల కమిటీ ముఖ్యాలయం, 9110537788 కి కాల్ చేయగలరు లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించమని తెలిపారు.

# వాగు వెడల్పు పేరుతో మట్టిని అమ్ముకుంటున్నారు

పర్చూరు, మేజర్‌న్యూస్: వాగు వెడల్పు పేరుతో అధికార పార్టీ నాయకులు మట్టిని అమ్ముకుంటున్నారని శాసన సభ్యుడు అయిన బాపట్ల పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడుఏలూరి సాంబశివరావు అన్నారు. స్థానిక వాగు కట్టలను ఆదివారం ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూవాగు ఉధృతికి బలహీనంగా ఉన్న గట్టులు తెగిపోయి పొలాల్లోకి



నీరు చేరుతుందని అన్నారు. అక్రమంగా వాగులో మట్టిని బయటకు తరలించికుండా వాగు కట్టలకు ఉపయోగిస్తే రైతులకు వరద వచ్చే సమయంలో పంట నష్టం ఉండదని సూచించారు. రైతులకు అధికార పార్టీ నాయకుల నుంచి కల్గుతున్న నష్టాన్ని గుర్తించ్చ ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు సాయం అందించాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలున్నారు.

# ప్రజా కంటక పాలనకు త్వరలోనే చరమగీతం

- నీటి ప్రాజెక్టుల నిర్వహణ గాలికి వదిలిన ప్రభుత్వం
- నాలుగున్నర సంవత్సరాల పాలన రైతుకు శాపం
- నష్టపోయిన ప్రతి రైతుకు సాయం అందించాలి
- మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన గొట్టిపాటి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మిఛాంగ్ తుఫాను ప్రభావంతో నష్ట పోయిన రైతులను ప్రభుత్వం తక్షణ సాయం అందించి ఆదుకోవాలని క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి నష్టం వివరాలను అంచనా వేయాలని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండ లంలో తుఫాన్ ధాటికి దెబ్బతిన్న పంటలను ఆదివారం మరోసారి ఆయన పరిశీలించారు మండలంలోని తంగేడు మళ్ళీ చవిటి పాలెం గ్రామాలలో దెబ్బతిన్న పంటలను ఆదివారం ఆయన పరిశీలించారు మిసంగ్ తుఫాను బాపట్ల కేంద్రంగా చీర దాటడంతో జిల్లాకు అపారంగ నష్టం కలిగిందని ముందుగా సమాచారం ఉన్నప్పటికీ నష్టాన్ని తగ్గించడంలో ప్రభుత్వం అసమర్థత మరోమారు బయటపడిందని ఫలితంగా రైతుకు పెద్ద ఎత్తున నష్టం పోయారని ఆయన విమర్శించారు చెవిటి పాలెం తంగేడు మళ్ళి గ్రామాలలో తుఫాను కు దెబ్బతిన్న మిర్చి అరటి వరి పొగాకు పంటలను ఆయన పరిశీలించారు పంట నష్టం వెయ్యడంలో అధికారులు ఇప్పటికీ మీనా మేషాలు లెక్కిస్తున్నారని మండలంలో సుమారు 3000 ఎకరాలు పై పంట రైతులు నష్టపోయారని ప్రతి రైతుకు న్యాయం చేయాలని మిరప పంట రైతులకు లక్ష రూపాయల నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత ఏడాది ఆగస్టు 30వ తేదీన గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడవ గేటు కొట్టుకపోయిందని మరల రెండు రోజుల క్రితం రెండవ గేటు కొట్టుకపోయిందని ఫలితంగా నీరు రైతులకు ఉపయోగపడక సముద్రం



పాలవుతుందని ఇది ప్రభుత్వ చేతకానితనం కాదా అని ప్రశ్నించారు పంటల భీమా చెల్లించకుండా ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఫసల్ బీమా ద్వారా ఎంతమంది రైతులకు న్యాయం చేశారో చెప్పే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు ఈ క్రాప్ తో సంబంధం లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రాజకీయాలతో సంబంధం లేకుండా నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం ముందు జాగ్రత్తతో సరైన సమయంలో రైతులకు నీరు అందించి ఉంటే నవంబర్ డిసెంబర్ నాటికి చేతికి పంటలు వచ్చి ఉండేవని అన్నారు చేతికి వచ్చిన పంటలు నోటికి అందకుండా పోయాయని రైతులు నమోదు ఇవ్వమంటుంటే సాయం అందించడంలో ప్రభుత్వం మీనామేషాలు లెక్కిస్తుందని విమర్శించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు టిడిపి నాయకులు చేవూరి వాసు రెడ్డి రాష్ట్ర టిడిపి కార్యదర్శి ధూపాటి ఏసోబు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రాభివృద్ధికి టిడిపిని ఆదరించాలి :ఉగ్ర





కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే టీడీపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ లోని 9 వార్డులో మన ఊరు మన ఉగ్ర, భవిష్యత్‌కు గ్యారెంటీ బాబు ష్యురిటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపాలిటీలో త్రాగునీరు, రహదారులు, మౌలిక వసతులు కల్పించి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబు మళ్ళీ సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. నాలుగున్నర ఏళ్ళ వైసీపి పాలనలో ప్రజల సొమ్మును రకరకాలుగా జగన్ దోచుకున్నారని ఆరోపించారు. సంక్షేమం పేరుతో రాష్ట్రంలో అభివృద్ధిని విస్మరించారని తెలిపారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి, దీపం పథకం, ప్రతి ఇంటికి ఉచిత మంచినీటి కుళాయి, ట్రిపుల్ ఐటి, వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి ,యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మినేని వెంకటరెడ్డి, వివిఆర్ మనోహరరావు, బుల్లా బాలబాబు, తిరుపాలు, గుడిపాటి ఖాదర్, జంషీర్, తాజ్, రీటా ఫయాజ్, జిలాని, సుబ్బయ్య, రహిమాన్, ముళే బ్రహ్మారెడ్డి, రిజ్వాన్, మిన్ను, వాజిదా, తులసి, పార్వతి, దొరసాని, నారాయణమ్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# పంటలపై నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

## - మాజీ మంత్రి నక్క ఆనంద్ బాబు

కొల్లూరు, మేజర్ న్యూస్ : తుఫాన్ కారణంగా పంటలపై నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని - పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీ మంత్రి నక్క ఆనంద్ బాబు అన్నారు. ఆదివారం ఉదయం మెడికల్ క్యాంపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయన కొల్లూరు లోని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో మాట్లాడారు.ఇటీవల సంభవించిన తుఫాన్ వల్ల జరిగిన నష్టం ఆ నష్టాన్ని ఏ విధంగా నివారించాలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు.ప్రభుత్వం చేతకానితనం వల్లే రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం వ్యవసాయ పంట నష్టపోయారని , అయితే డెల్టా ప్రాంతంలో వరి వేసిన రైతులు దాదాపు 90% పూర్తిగా పంట నష్ట పోయారని అన్నారు. ప్రభుత్వం



ఇప్పటికైనా మొద్దు నిద్ర లేచి రైతులను ఆదుకోవాలని అన్నారు. పంట నష్టం జరిగిన తర్వాత కనీసం ఏనుమరేషన్ లేదు, ఏ పంట ఎంత నష్టపోయారు అనేది కనీస అవగాహన కూడా లేకుండా ఉంది ఈ ప్రభుత్వానికి ఆయన విమర్శించారు.రంగు మారిన మొలకలు వచ్చిన ప్రతి గింజలను ప్రభుత్వమే కొనాలని,అలాగే పంటకు నష్ట పరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిస్థితి ఏమిటి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మా ప్రభుత్వ హాయంలో కొనుగోలు కేంద్రాలు పెట్టి ప్రతి గింజ మొక్కజొన్న ను రైతులు వద్ద నుండి కొన్న మనీ ఆయన అన్నారు.పంటలు జొన్న , మొక్కజొన్న ,మినుములు తదితర విత్తనాలు అన్నీ కూడా ఫ్రీగా ఇవ్వా లని,జరిగిన పంట నష్టానికి పరిహారం పూర్తిగా అందించి అలాగే పంటలకు ఇన్సూరెన్స్ వచ్చే ఏర్పాటు చేయించా లన్నారు. రైతాంగానికి న్యాయం చేయడం కోసం తెలుగుదేశం పార్టీ పోరాటాలు చేయడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని అను బాబు అన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, కొల్లూరు పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ దూళిపూడి కృష్ణ, గుత్తికొండ జ్ఞానచంద భగవాన్, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవాలయాల శంకుస్ధాపన

## –ముఖ్య అతిధిగా ఏలూరి సాంబశివరావు

## –శంకుస్ధాపన ప్రారంభోత్సవంలో ఏలూరి

ఇంకొల్లు, మేజర్ న్యూస్: శ్రీగంగా పార్వతీ సమేత భీమలింగేశ్వర స్వామి మరియు శ్రీకోదండ రామ స్వామి దేవాలయాల శంఖుస్ధాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వాహకులు నిర్వహించారు. మండలంలోని గంగవరం గ్రామంలో ఆదివారం దేవాలయాల శంఖుస్ధాపన మహోత్సవానికి ముఖ్య అతిధిగా పర్చూరు శాసన సభ్యుడు అయిన బాపట్ల పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావు హాజరయ్యారు. శ్రీశైలం నుంచి విచ్చేసిన వేదపండితులతో శంఖుస్ధాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా, మహిళలు మంచి నీటి చెరువు నుంచి బిందెలతో నీటినీ తీసుకు వచ్చి శంఖుస్ధాపన హోమంలో పోసారు. కరి శ్రీనివాసరావు దంపతులు హోమం మరియు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏలూరి సాంబశివ రావు గోత్ర నామం పేరిట వేదపండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించితీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం,అయ్యప్ప స్వాముల భజనా కార్యక్రమాలను నిర్వహించగా వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమ ఏర్పాట్లను కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేశారు.



# రామచంద్రయాదవ్ పర్యటనంటే ప్రభుత్వానికి భయం

### రాష్ట్ర సమన్వయసారధి మరియం శ్రీనివాసులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ పర్యటన అంటే జగన్ ప్రభుత్వానికి భయం వేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి మిరియం శ్రీనివాసులు విమర్శించారు. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను పరామర్శి ంచడానికి వస్తున్న ఆయనకు హెలికాప్టర్ పర్యటనకు అనుమతి నిరాకరణ సిగ్గు చేటని అన్నారు. ఆదివారం నగరంలోని ఎంసీఐ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. 10వ తేదీన కర్నూలు ప్రకాశం పశ్చిమగోదావరి జిల్లాలలో హెలికాప్టర్ ద్వారా పర్యటించాలని హెలిక్యాప్టర్ ల్యాండింగ్ కొరకు అధికారులను అనుమతి కొరకు ప్రయత్నం చేయగా అధికార పార్టీ నాయకుల ఒత్తిడి వలన పర్మిషన్ ఇవ్వకుండా వ్యవహరించిన అధికారుల తీరును తీవ్రంగా తప్పుపట్టారు. ప్రభుత్వ అధికారులు నాలుగున్నర సంవత్సరాలుగా అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. నేడు తుఫాను వలన నష్టపోయిన రైతులను ఆదుకోవటానికి వస్తున్న రామచంద్ర యాదవ్ హెలికాప్టర్ ల్యాండింగ్ పర్మిషన్ ఇవ్వ కుండా అడ్డుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. మరో నాలుగు నెలలలో ప్రస్తుత అధికార పార్టీ ఎన్నికలలో ఘోర పరాజయం చెందుతున్నది అని శ్రీనివాసులు అన్నారు. అధికారపార్టీ నాయకుల ఒత్తిడికి గురై ల్యాండింగ్ పర్మిషన్ ఇవ్వకుండా నిరాకరించిన అధికారుల చర్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మా జాతీయ అధ్యక్షులు కార్తీక మాసంలో ఎంతో ఐక్యమత్యంతో కార్తీక వన భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్న సందర్భంగా ప్రజల పిలుపుమేరకు ఒక ప్రక్క తుఫాన్ రైతులను పరామర్శిస్తూ మరోపక్క వనభోజన కార్యక్రమాలలో పాల్గొనాలని హెలి కాప్టర్ ద్వారా ప్రయాణించాలని ప్రయత్నం చేయడాన్ని అధికార పార్టీ నాయకులు అడ్డుకో వడం సరైనది కాదన్నారు రానున్న ఎన్నికలలో బీసీవై పార్టీ సత్తా చాటుతుందని శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు యాదవ జేఏసీ జిల్లా అధ్యక్షుడు గోపి కృష్ణ యాదవ్, జిల్లా బీసీ నాయకులు అమ్మనబోయిన మాధవరావు, నాగేశ్వరరావు, అప్పారావు, సుధా మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఒంగోలుకు మాగుంట రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు ఒం గోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక రామ్ నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యకర్తలకు అందుబాటులో ఉంటా రని తెలిపారు. 6 గంటలకు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. 12వతేదీన ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 9గంటలకు నగరంలోని విఐపి రోడ్డులో ఉన్న మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆయన స్వగృహంలో నిర్వహించు జన్మదిన వేడుకల్లో పాల్గొంటారు. 11గంటలకు తిరిగి మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## వర్షాలకు దెబ్బతిన్న పొగాకు తోటలు పరిశీలన

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఆదివారం నాడు టంగుటూరు పొగాకు బోర్డు వేలం కేంద్రానికి మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పొగాకు తోటలను పరిశీలించడానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు విచ్చేసి రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అలాగే దెబ్బతిన్న పొగ తోటలకు బోర్డు నుంచి సహాయక సహకారాలు తప్పనిసరిగా అందజేస్తారని తెలిపారు. పొగ తోటలును పరిశీలించిన గ్రామా లైన జమ్ములపాలెం, కాకుటూరివారిపాలెం, పాలేటి పాడు, తూమాడు కే.ఉప్పలపాడు గ్రామాలను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బోర్డు మెంబర్ బొడ్డుపాటి బ్రహ్మయ్య, ప్రాంతీయ అధికారి లక్ష్మణ్ రావు, రామాంజనేయులు, వేలం నిర్వహణ అధికారి, టంగుటూరి వేలం నిర్వహణ అధికారి ఏ.శ్రీనివాసరావు, సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ జి. సిద్ధరాజు,



టంగుటూరు పొగాకు బోర్డు రైతు నాయకులు పోతుల నరసింహారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,పొగాకు బోర్డు క్షేత్ర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా మహారుద్రాభిషేకం



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలి లోని ఆనంద ఆశ్రమంలో కార్తీకమాస బహుళ ద్వాదశి పురస్కరించుకొని శివదీక్ష పరుల ఆశ్రమ నిర్వాహకులు భైరవా నంద స్వామి ఆధ్వర్యం లో ఆనంద ఆశ్రమంలో వేలసియున్న శ్రీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి వారికి లక్క వరం శ్రీ శ్రీ కృష్ణ స్వామి వారిచే గణపతిపూజ, మహన్నా యస పూర్వకం, మహారుద్రాబి షేకములు, కుంకుమ పూజ, భజన కార్యక్రమంలు శనివారం ఎంతో వైభవంగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల నుండి అధికసంఖ్యలో సకల మాలదీక్షపరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అల్పాహారం ఏర్పాటు చేశారు.

## రామచంద్ర యాదవ్ పర్యటనకు అడ్డంకులు సిగ్గుచేటు

### అడ్వకేట్ నర్రావుల శ్రీనివాస్ యాదవ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: రైతుబిడ్డ, బీసీవై పార్టీ వ్యవస్థాపకులు రామచంద్ర యాదవ్ తుఫాను భాదితులను పరామర్శించేందుకు వస్తున్న ఆయన్ను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గు చేటని అడ్వకేట్ నర్రావుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. ఇది ప్రజాస్వామ్యం కాదన్నారు. బిసివై పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని, అది చూసి ఓర్వలేని ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందన్నారు.

ఇలాంటి ఎన్ని చర్యలకు పాల్పడినా బిసీవై పార్టీని ప్రజలకు చేరువ కాకుండా ఆపలేరని స్పష్టం చేశారు. రాబోవు ఎన్నికల్లో బీసీలు బిసివై పార్టీకి ఓట్లు వేయటానికి సిద్దంగా ఉన్నారన్నారు. బీసీలు తమ ఓటు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యమ్రంలో నేతలు బలరాం కృష్ణ యాదవ్, తోక వీరయ్య, ఇనుముక్కల ప్రదీప్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పేరుతో సంక్షేమ పథకాలు కట్





### కొండేపి ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయ స్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పెరిగిన విద్యుత్ చార్జీలతో రాష్ట్ర ప్రజలు కరెంటు స్విచ్ వేయాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి మండల పరిధిలోని మూలగుంటపాడు పంచాయతీలో అమరావతి రోడ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఎక్కడ చూసినా కరెంటు కష్టాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. 2014 ముందు చీకట్లో ఉండే రాష్ట్రాన్ని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు కష్టాలు తీర్చి మిగులు కరెంటుతో ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలను మూడుసార్లు పెంచడమే కాకుండా విద్యుత్ కోతలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కరెంటు చార్జీలను విపరీతంగా పెంచి పేదలకు వచ్చే సంక్షేమ పథకాలను కరెంటు బిల్లులను సాకుగా చూపి అడ్డుకట్ట వేశారన్నారు. ఈ కరెంటు చార్జీలను చూసి ప్రజలు తట్టుకోలేకపోతున్నామని తెలిపారు. కరెంటు షాక్ తో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పడిపోవడం ఖాయమనితెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు పున సమీక్ష చేసి తగ్గించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనను ఇంటింటికి తిరిగి వివరించి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, జిల్లా న్యాయభాగం అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోనపురెడ్డి సుబ్బారావు, నరాల సుధాకర్, అంబటి శ్రీను,

# బిజెపి బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మండలంలో బిజెపి బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని పలువురు బిజెపి నాయకులు అన్నారు. ఆదివారం సిఎస్ పురం పట్టణంలో బిజెపి యువమొర్చా కార్యకర్తల సమావేశం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య సమక్షంలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న బిజెపి యువమోర్చా జిల్లా నాయకులు పువ్వాడి దామోదర్, ఇంచార్జి కృష్ణచైతన్య మాట్లాడుతూ బిజెవైయం కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి గురించి అదేవిధంగా ప్రజాసంక్షేమ పథకాలను వివరించి బిజెపి మరింత అభివృద్ధి చెందేవిధంగా కార్యకర్తలు కృషిచేయాలని అంతేకాకుండా బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చిన విషయాన్ని



ప్రజలకు వివరించాలని దేశం మరింత అభివృద్ధి చెందాలంటే బిజెపి ప్రభుత్వంతో సాధ్యమని విస్తృత ప్రచారం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి వెంకటరమణయ్య, పి.దామోదర్, కృష్ణచైతన్య, ఇండ్ల వెంకటసత్యం, తిరుమలశెట్టి శేఖర్, సంగిశెట్టి అనిల్ కుమార్, కల్లం సుబ్బారెడ్డి, గంజి మనోజ్ రెడ్డి, పాడే అరవింద్, పాశంరామకృష్ణ, మారాసుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం చదవటం మా కిష్టం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగినది. తదుపరి పిల్లలతో మర్యాద రామన్న కథలు, రాబిన్ హుడ్ సాహస కథలు చదివించడం జరిగింది. తదుపరి పిల్లలను పొడుపు కథలు అడగటం, సమాధానాలు చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య పిల్లలకు పుస్తకాలు చదవటం వలన ఉపయోగాలు గురించి తెలి జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాల య సిబ్బంది కె.సంపూర్ణమ్మ, యం.శ్రీనివాసులు, యస్. అనిల్ బాబు, టి.గోవిందమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

## ఎపి కాంగ్రెస్ అధ్యక్షుడు రుద్రరాజుని కలసిన కొండారెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్ర రాజును దర్శి ఇంచార్జ్ పుట్లురి కొండా రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకముగా కలిశారు. దర్శిలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు, స్థానికంగా ఎదురుకుంటున్న సమస్యలతో పాటు పార్టీ బలోపేతంకు చేపడుతున్న కార్యక్రమాల గురించి తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొనట్లు కొండారెడ్డి తెలిపారు.

## ఘనంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కార్తీ క మాసం సందర్భంగా మండ లంలోని కరేడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వరస్వా మి ఆలయంలో కార్తీకమాసం వేడుక లు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివార్ల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మానవ హక్కులపై అవగాహన సదస్సు



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివారం నగరంలోని దేవుడు చెరువు దగ్గర వేదిక ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవ హక్కుల అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్.కె సిద్దాంబి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ప్రతి ఒక్క పౌరుడు కూడా తమ హక్కులను విధులను తెలుసుకొని జీవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కళారంగం జిల్లా అధ్యక్షురాలు చల్లా నాగేశ్వరమ్మ, మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు రమాదేవి, శాంతిరాజు, రఘు, కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ రావూరి సదానంద రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అవ్వారు సుబ్బారావు పర్యవేక్షణలో జరిగింది.

# వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: ఎం.షంషీర్ అలీ బేగ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు పరుస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి రాష్ట్ర సెక్రెటరీ డాక్టర్ ఎం.షంషీర్ అలీ బేగ్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని 42వ బూత్ లెవెల్ పార్టీ కార్యకర్తల సమావేశం బూత్ కన్వీనర్ ఉత్తమ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం ఉదయం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అలీ బేగ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా రంగ సంస్థలను అభివృద్ధి పరచాలని అన్నారు అమ్మ ఒడి విద్యార్థి పథకం ద్వారా రాష్ట్రంలో లక్షలాదిమంది విద్యార్థులు ఎంతో లబ్ధి పొందుతున్నారని అన్నారు ఆర్థికలేమితో విద్యకు దూరం కాకూడదని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో వైద్య రంగాన్ని ప్రోత్సహించేందుకు రూ.500 కోట్లతో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డికి పార్టీలకు రహితంగా ప్రతి ఒక్కరు మద్దతు పలకాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గం నుండి కేపీ నాగార్జున రెడ్డిని తిరిగి అత్యధిక మెజారిటీతో గెలిపిం చుకునేందుకు ఇప్పటినుండే కృషి చేయాలని వైసిపి రాష్ట్ర సెక్రెటరీ డాక్టర్ షంషీర్ అలీబేగ్ పార్టీ కార్యక ర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ వైసిపి ఎలక్షన్ కంట్రోల్ రూమ్ ఇన్చార్జి పత్తి రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథ కాల పట్ల అన్ని వర్గాల ప్రజలు పూర్తిస్థాయి లో సంతృ ప్తితో ఉన్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి విద్యార్థికి అమ్మఒడి, విద్యా దీవెన, వృద్దులకు వృద్ధాప్య పింఛన్‌తో పాటు పేదలకు జగనన్న నివాసం పథకం ద్వారా పక్కా గృహాలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. జగన్ హయాంలో పార్టీలకు, వర్గాలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందాయని రవిచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ సురేష్, గృహ సారథులతో పాటు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పశు భీమా పథకాన్ని పునరుద్ధరించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: పశు నష్టపరిహారం రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న 100 కోట్లు రూపాయలు నిధులులను వెంటనే పెంపకం దారులు, రైతులు అకౌంట్‌కు జమ చేసి ఆదుకోవాలనిఏపీ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంగోలులోని ప్రజాసంఘాల కార్యాలయం (ఎల్‌బి జి భవన్)లో సంఘం ప్రకాశం జిల్లా కమిటీ సమావేశం కండే బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్ అలాగే జిల్లా కార్యదర్శి తోట తిరుపతి రావు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక రకాల జబ్బులతో యాక్సిడెంట్లు ప్రకృతి వైపరీత్యాల వలన వందలాది జీవాలు చనిపోయి పెంపకం దారుల ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పశు భీమా పేరుతో మరో కొత్త పథకాన్ని తీసుకువచ్చి కేవలం 10 శాతం మాత్రమే గొర్రెలకుభీమా చేసి మధ్యలోనే ఆ పథకాన్ని ఆపేయడం జరిగిందని అన్నారు. గొర్రె ఖరీదును ఆరువేలుగా నిర్ణయించడం సరైనది కాదని దాన్ని పదివేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు, సంఘం జిల్లా నాయకులు, బొడ్డు రామరాజు, రావెళ్ల వెంకట్రావు, గుమ్మ బాలనాగయ్య ,నక్క గంగరాజు, బొమ్మను పోయిన శివయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, కోనంకి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాంగ పెద్దల కార్తీక వనభోజనాలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం, దేవలా మనో బ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం, అన్ని గ్రామముల సేనాధిపతులు ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు జరిగినాయి. కార్తీక మాసం సందర్భంగా చివరి ఆదివారం రోజున చీరాల రూరల్‌లోని దేవాంగ పురి పంచాయతీ లోని బీవీ అండ్ బిన్ హైస్కూల్‌లో 12 గ్రామంలోని బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం వారు దేవల మనోబ్రహ్మ సంఘం వారు, 12 గ్రామంలోని ప్రజలు సేనాధిపతులు కలిసి వన భోజనాలు ఏర్పాటు చేశారు. ముందుగా కుల గురువు హంపి పీఠాధిపతి శ్రీ దయానందపురి స్వామీజీ పందిళ్లపల్లిలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి, తదుపరి కుల పెద్దలు ఏర్పాటు చేసిన వాహనంలో పందిళ్ళపల్లి నుండి హస్తనా పురం వరుకు ఊరేగింపుగా రావడం జరిగింది. తదుపరి బీవీ బిన్ హైస్కూల్‌లో పెద్దలు అందరితో కలిసి సభ వేదిక సమావేశం కాగా ఆయనను పెద్దలు భక్తులు తగు రీతిలో చలువలతో సత్కరించారు. తదుపరి సుమారు 15 వేల మందికి వన భోజనాలు కమిటీ వారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హంపి పీఠధిపతి దయానంద పురి స్వామీజీ, ఏపీ దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, ఏపీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డీకే నాగరాజు, మాజీ అధ్యక్షులు నక్కిన చిన్న వెంకట్ రాయుడు, మాజీ ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి శివ శంకరయ్య, వేటపాలెం జడ్పీటీసీ బండ్ల తిరుమల దేవి, ఏపీ మహిళా అధ్యక్షులు సజ్జా హేమలత, బండారు ఆనంద్ ప్రసాద్ మాజీ చైర్మన్ పెదన, బాలనందం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సజ్జా వెంకటేశ్వరావు, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుర్మా రాహుల్జి, ప్రధాన కార్యదర్శి అరుణ్ బాబు, దేవలా మనోబ్రహ్మ అధ్యక్షులు మెహన్ రావు వోలుకుల, ఏపీ పండితలు అర్చకులు సంఘం అధ్యక్షులు చల్లా రామారావు, మాజీ ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరావు, గుత్తి విశ్వేశ్వరావు, కర్ణ లక్షరావు, బుసం శ్రీను, చింత రాము, గుత్తి శ్రీనివాస బాబు (మునసబు) మెదలుగు పాల్గొన్నారు.

## 'వ్యవసాయానికి సాగు నీరు ఇవ్వాలి'



మద్దిపాడు, మేజర్‌న్యూస్: గుండ్లకమ్మను ఎమర్జెన్సీ ప్రాజెక్టుగా ప్రకటించాలని లేకపోతే ఏడాదికి ఒక గేటు చొప్పున అన్ని గేట్లు కొట్టకపోతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్ అన్నారు. మండల పరిధిలోని మల్లవరం లో గల గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుల ఓబుల్ రెడ్డి జలాశయం నాలుగు నియోజకవర్గంలోని తాగు నీరుకి సంబంధించి ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం లోనే అనేక లోపాలు జరిగినట్టుగాతేట తెల్లమవు తుందన్నారు. ఏడాదిన్నర కిందట మూడో నెంబర్ గేటు కొట్టకపోయిందని, అది రిపేరు దశలో ఉండంగానే మరొక గేటు కొట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనబడుతుంది అన్నారు. మిగతా గేట్లు కూడా తుప్పు పట్టి ఉన్నాయని, ప్రాజెక్టుకు వరద నీరు పుష్కలంగా వస్తే అవి కూడా కొట్టకపోతాయని అన్నారు. గేట్ల మరమ్మత్తుల కోసం ప్రభుత్వం తొమ్మిది కోట్లు కేటాయించిందని, టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రావడం లేదని పేర్కొన్నారు. దీనిని బట్టి చూస్తే ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రైతులపై ఎలాంటి చిత్తశుద్ధి ఉందో గుండ్లకమ్మ ప్రాజెక్టు నిదర్శనం అన్నారు. ప్రభుత్వంపై నమ్మకం లేకనే కాంట్రాక్టర్లు ముందడుగువేయలేకపోతున్నారన్నారు. ఏడాదికి ఒక గేటు కొట్టకపోతే అసలు జలాశయం మనుగడే ప్రశ్నార్థకమని చెప్పారు. ఇప్పటికే ప్రాజెక్టు డెడ్ స్టోరీకి చేరిందన్నారు. సాగు, తాగు నీరుకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఉన్న ప్రాజెక్టులను కాపాడుకునే పరిస్థితి లేదని, కొత్తవి వచ్చే పరిస్థితి కూడా లేదని ఆయన మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్టు, పాలేటి పల్లి రిజర్వాయర్, రామతీర్థం ప్రాజెక్ట్ లో సమస్యలు కూడా పరిష్కారం కాలేదన్నారు. ప్రాజెక్టును పరిశీలించిన వారిలో సెక్రటేరియట్ మెంబర్స్ మాబు ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు జయంతి బాబు,కాలం సుబ్బారావు,మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, సుబ్బారావు, వెంకటేశ్వర్లు,శ్రీను, కాశీం పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలో బహిరంగ ప్రదేశంలో పేకాడుతున్న నలుగురు వ్యక్తులను కనిగిరి సిఐ శివరామకృష్ణారెడ్డి, హనుమంతునిపాడు ఎస్ఐ శివ నాగరాజు సిబ్బందితో కలసి అరెస్ట్ చేసి వారి వద్దనుండి రూ.95,500 లను సీజ్ చేయడమైనది. నిందితులను కోర్టుకు హాజరుపరచున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా శివరామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో పేకాట ఆడుట, కోడిపందాలు, మద్యం సేవించుట చట్టా వ్యతిరేక కార్యక్రమాలు ఎవరైనా చేసిన ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## పండిన పంట నీటి పాలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తుఫాను కారణంగా రైతుకళ్ళల్లో కన్నీళ్లు తిరుగుతున్నాయని జనతాదళ్ నాయకుడు తాత సాయిబాబు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నందలి తొమ్మిది జిల్లాలలో తుఫాను రైతులను అతలాకుతలం చేసిందని ఆయనవిచారం వ్యక్తం చేశారు. రైతులు మనో ధైర్యాన్ని నింపాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.75 కేజీల ధాన్యమును రూ 2వేల 500లకు కొనాలని డిమాండ్ చేస్తూ,మాట తప్పని, మడం తిప్పని జగన్మోహన్ రెడ్డి రైతుల ను కాపాడాలని సాయిబాబా అభిప్రాయపడ్డారు. రైతులకు ఒక్కొక్క ఎకరాకు రూ 40వేలు చెల్లించాలని సాయిబాబా తెలియజేశారు.కేంద్రంతొందరగా రాయితీలు ప్రకటించాలని నష్టాలు అంచనా వేసి వెంటనే నష్టపరిహానాన్ని విడుదల చేయా లని సాయిబాబు డిమాండ్ చేశారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలో తెలుగు యువత అధికార ప్రతినిధి

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు శ్రీ కాకతీయ కళ్యాణ మండపం నందు మరనాత టెంపుల్ వారి సెమీ క్రిస్మస్ వేడుకలలోముఖ్య అతిథిగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూధన్ ప్రసాద్ మరియు ముఖ్య ప్రసంగికులు పాస్టర్. అల్లూరి విశ్వ ప్రసాద్ పాల్గొన్నారు కనగాల మధుసూధన్ ప్రసాద్ మాట్లాడుతూఏసుక్రీస్తు దావీదు పట్టణమందు రక్షకుడిగా పుట్టిమన మధ్య ఎప్పుడూ ప్రేమను, కరుణను, క్షేమముకలిగి ఉండాలని బోధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గం నుంచి అన్ని మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు మరియు యువత ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

# తపాలా ఉద్యోగుల సేవలు మరపురానివి

### తపాలా ఉద్యోగుల మహాసభలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ








మార్కాపురం, మేజర్‌న్యూస్: అఖిల భారత తపాల ఉద్యోగుల సంఘం గ్రూప్-సి 40 రాష్ట్ర మహాసభలు మార్కాపురం పట్టణంలోని మాధవి గ్రాండ్ ఇన్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిధులుగా మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మహాసభలను ఉద్దేశించి జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ స్వతంత్రానికి ముందు నుంచి పోస్టల్ సేవలు సద్వినియోగం అవుతున్నాయని, మూడు సైనిక దళాల మాదిరిగా పోస్టల్ ఉద్యోగుల సంఘం సేవలు మరపురానివని అన్నారు. మార్కాపురం శాసనసభ్యులు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పాత రోజుల్లో పోస్టల్ మనీ ఆర్డర్ పంపియాలంటే ఎంతో ఇబ్బంది పడే వాళ్ళని ఇప్పుడు ఇబ్బంది లేకుండా పోస్టల్ సేవలు కొనసాగించడం జరుగుతుందని, పోస్టల్ యూనియన్లకు ఇంత ప్రాధాన్యత వచ్చిందంటే పాత రోజుల్లో నాయకులు ఒక పార్టీలో పెట్టబట్టి ఇప్పుడు ఒక గుర్తింపు వచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్ర సెక్రటరీ శ్రీధర్ బాబు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, మార్కాపురం పోస్టల్ సూపర్డెంట్ కే శ్రీనివాస్, మార్కాపురం పోస్ట్మాస్టర్ సయ్యద్ సుభాని, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి, మార్కాపురం సెక్రెటరీ హర్షద్ ఖాన్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.రమేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డీకే రఫీ పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు

### గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం మార్కాపురం మండలంలోని తూర్పు పల్లి సచివాలయం పరిధిలోని మాల పాటిపల్లి గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి ప్రతి గడపకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కెపికి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నారు బాపన్ రెడ్డి, ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గొల్లమారి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటీసీ శ్రీనివాస్ రెడ్డి, సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



## మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని మీ సేవ కేంద్రం సమీపమున గల యస్.సి.కాలేజ్ గర్ల్స్ హాస్టల్ నందు మండల న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో ప్యానల్ న్యాయ వాదులు కె.రవిప్రకాష్ బాబు, యస్.కె.ఫాజిల్ న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయ వాదులు మాట్లాడుతూ భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించే హక్కులు ఉన్నాయని, కాని ఆ హక్కులను ఎవరు గౌరవించడం లేదని,సాటి మనిషిని మనిషిగా చూడటం లేదని, కుల, మతాల జాడ్యం వీడలేదని, ప్రతి ఒక్కరు ప్రాధమిక హక్కులకు లోబడి జీవించాలని, మనుషుల జీవితాలకు భద్రత కల్పించేందుకు 1948 డిసెంబర్ 10 న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటన చేసిందని తెలిపారు. హాస్టల్ బాలికలకు ఎటువంటి సహాయం అవసరం ఐనచో మా మండల న్యాయ సేవాధికార సంస్థ కు తెలియ జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ బి.జయమ్మ, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి చెక్కుల పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: అప్పుల బాధ తాళలేక మృతి చెందిన బాధిత కుటుంబాలకు మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని తూర్పుపల్లి, కొండేపల్లి గ్రామాలకు చెందిన గోలమారి కోటి రెడ్డి, మూల ఆదినారాయణమ్మలు 8నెలల క్రితం వ్యవసాయం చేసి నష్టాలు రావడంతో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరి కుటుంబ సభ్యులకు 7 లక్షల చొప్పున మంజూరైన చెక్కు నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, జెడ్.పీ.టీ.సి నారు బాపన రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, తూర్పుపల్లి యం.పీ.టీ.సి మాలపాటి శ్రీనివాసరెడ్డి, గజ్జలకొండ ఆర్.బీ.కె సిబ్బంది వెంకటేష్, నవీన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.



## స్టేషన్ మాస్టర్, రైల్వే ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వైవి రమణ పదవీ విరమణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నందు రైల్వే డిపార్ట్మెంట్‌లో స్టేషన్ మాస్టర్‌గా, రైల్వే ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌గా 34 సంవత్సరాలనుండి పనిచేస్తున్న దిగువమెట్ట ప్రాంతానికి చెందిన వైవి రమణ పదవీ విరమణ కార్యక్రమంను గిద్దలూరు రైల్వే స్టేషన్ నందు ఘనంగా నిర్వహిం చారు. రైల్వే డిపార్ట్మెంట్, బంధుమిత్రులు వైవి రమణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్లు, ఆర్‌పియఫ్ సిబ్బంది, రైల్వే సిబ్బంది, బంధుమిత్రులు పాల్గొన్నారు.



## అయ్యప్ప విలక్కి మహోత్సవంలో జంకె వెంకటరెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక అయ్యప్ప దేవాలయంలో జరుగుతున్న విలక్కి మహోత్సవ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి పాల్గొన్నారు.



## వనభోజనంలో జంకె వెంకటరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణానికి సమీపంలో గల నరసింహస్వామి కొండ దగ్గర జరుగుతున్న ఉప్పెర కులస్థుల వనభోజన కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైకాపా అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఆదివారం జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో మాజీ ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 306 మంది పాల్గొన్నారు. వీరందరికీ బీపీ, షుగర్ పరీక్షలతో పాటు కంటి వైద్య పరీక్షలు చేశారు. కంటి సమస్యలతో ఉన్నవారికి శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రుతూజ పాటిల్, డాక్టర్ సోనాలి బెహ్రా కంటి పరీక్షలు చేసి అవసరం అయిన 185 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు.ఆపరేషన్ కు ఎంపికైన వారిలో మొదటి విడతగా ఆదివారమే 50 మందిని పెద కాకాని శంకర కంటి ఆసుపత్రికి ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. మిగిలిన వారు ఈనెల 12న 60 మంది, 13వ తేదీ 65 మంది ప్రత్యేక వాహనాల్లో తీసుకెళ్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మెడికల్ క్యాంపుకు వచ్చిన వృద్ధులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి పరామర్శించారు. ఐటీడీపీ కో ఆర్డినేటర్లు మార్నేని రామకృష్ణ, మద్దిశెట్టి రమాదేవి, ముప్వ రంగసాయి, కూడలి రోశయ్య, నారపరెడ్డి వెంకటరెడ్డి, ఖాజా హనుమంతరావు, నాగరాజు, రాజా, దశరథ, బ్రహ్మయ్య, శరత్, మధు, మహేంద్ర తదితరులు వాలంటీర్లుగా వ్యవహరించారు.



## సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన బూచేపల్లి వెంకాయమ్మ

మార్కాపురం, మేజర్‌న్యూస్: మండలంలోని గజ్జలకొండ, తూర్పుపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించినటువంటి సచివాలయాలు, ఆర్బికే కేంద్రాలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ, ఎమ్మేల్యే నాగార్జునరెడ్డి ఆదివారం ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మరియు రైతులకు అవసరమైన సమస్యలను వీలైనంత వరకు గ్రామాల



లోనే పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో, ప్రజలకు కావలసినటువంటి అన్ని ధ్రువీకరణ పత్రాలు గ్రామాలలో అందే విధంగా ఉండాలనే ఉద్దేశంతో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మార్కాపురం శాసనసభ్యులు నాగర్జున రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సేవలందించాలనే దృక్పథంతో ప్రజలకు కావలసినటువంటి ధ్రువీకరణ పత్రాలు గ్రామాల్లోని అందే విధంగా, రైతులు తమ సమస్యలను గ్రామాలలో పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నారు బాపన రెడ్డి, ఎంపీడీవో, మండల వ్యవసాయ శాఖ అధికారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత శాఖల అధికారులు వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## 21వ గనుల భద్రతా వారోత్సవాలు

- ప్రకాశం,బాపట్ల,పల్నాడు జిల్లాలల్లోని 88 గనులల్లో భద్రతా వారోత్సవాలు.
- 24వ తేది ఒంగోలులో ముగింపు భద్రతా వారోత్సవాల వేడుకలు..
- నేడు జివిటిసిలో భద్రతా వారోత్సవాల సభ...

చీమకుర్తి, మేజర్న్యూస్ః డిపార్ట్‌మెంట్ ఆఫ్ మైన్స్ అండ్ సేఫ్టీ అధికారుల మార్గదర్శకత్వంలో 21వ గనుల భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆదివారం రామతీర్ధంలోని జి.వి.టి.సి.లో జరిగిన విలేకర్ల సమావేశంలో గ్రానైట్ గనుల భద్రతా వారోత్సవాల వివరాలను తెలియజేశారు. ప్రకాశం, బాపట్ల మరియు పల్లాడు జిల్లాలల్లోని 88 గనులల్లో భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, వాటిల్లో చీమకుర్తిలో 14 గ్రానైట్ క్వారీలల్లో, బల్లికురవలో 17 గ్రానైట్ క్వారీలల్లో, గురిజేపల్లిలో 14 గ్రానైట్ క్వారీలల్లో, కనిగిరిలో 8 గ్రానైట్ క్వారీలల్లో 11వ తేది నుంచి 16వ తేది వరకు త నిఖీ బృందాలు పర్యటిస్తాయని, తనిఖీ బృందాలల్లో కన్వీనర్‌గా మొదటి శ్రేణి మేనేజరు, కో–కన్వీనర్‌గా సెకండ్ క్లాస్ మేనేజరు, సభ్యులుగా మెకానికల్ ఇంజనీర్ లేక ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఉంటారని తెలిపారు. భద్రతా వారంలో భాగంగా వివిధ రకాలైన యంత్రాలు (జాక్,ఎక్సికవేటర్‌లు,డంపర్‌లు,డ్రిల్లింగ్ మొదలైనవి) నిర్వహించే గనుల్లోని కార్మికుల జ్ఞానం మరియు అనుభవాన్ని పరీక్షించేందుకు ట్రేడ్ టెష్టులు నిర్వహిస్తున్నామని చీమకుర్తిలో 17, బల్లికురవ, గురిజేపల్లి 14 ఉంటాయన్నారు. ఈ నెల డిశెంబరు 24వ తేది ఒంగోలులో గనుల భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయన్నారు. గనుల భద్రతా వారోత్సవాలకు హోస్ట్‌గా యాపిల్ గ్రానైట్స్ లిమిటెడ్ సంస్థ వ్యవహరిస్తున్నారన్నారు.

**- నేడు రామతీర్థంలో జి.వి.టి.సి.లో గనుల భద్రతా వారోత్సవాల సభ...**

రామతీర్ధంలోని జి.వి.టి.సి.లో 21వ గనుల భద్రతా వారోత్సవాల సభ సోమవారం ఉదయం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా డిప్యూటీ డైరెక్టరు జనరల్ బిపి సింగ్, డైరెక్టరు మైన్స్ సేఫ్టీ సుపిరియో చక్రవర్తి, డిప్యూటీ డైరెక్టరు మైన్స్ సేఫ్టీ జ్ఞానేశ్వర్ మరియు మైనింగ్ అధికారులు హాజరు కానున్నారని, కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. విలేకర్ల సమావేశంలో ఒంగోలు గెలాక్సీ గ్రానైట్ అధినేత చలువాది బదరీ నారాయణ, ఆర్ఆర్ఆర్ గ్రానైట్ యజమాని ఆర్.పి.రవిచంద్ర, జి.వి.టి.సి.ప్రధాన కార్యదర్శి ఎ.సుభాస్కర్ రెడ్డి, హంస గ్రానైట్ ప్రతినిది ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, యాపిల్ గ్రానైట్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శిద్దా పవన్‌కుమార్, 21వ గనుల భద్రతా వారోత్సవాల ప్రధాన కార్యదర్శి పి.వెంకట లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హత్యచేసేందుకు భర్త యత్నం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళను వివాహ్ చేసుకునేందుకు కట్టుకున్న భార్యను హత్య చేసేందుకు భర్త ప్రయత్నించాడు. ఈ దుర్ఘటన ఆదివారం స్థానిక రామకృష్ణాపురం శ్రీరాంనగర్‌లో చోటుచేసుకుంది. బాధితు రాలు ఔట్ పోస్టు పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల మేరకు గద్దె వెంకట నాగలక్ష్మికి రమేష్‌తో గత 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం కాన్పు సమయంలో నాగలక్ష్మికి కొంత అనారోగ్య సమస్య రావడంతో తల్లిదండ్రుల సహకారంతో వైద్యుల సలహాల మేరకు మందులు వాడుతుంది. నాగలక్ష్మి ఆరోగ్యం సరిగ్గా లేనందున ఇంటి పని చేసేందుకు అదే ప్రాంతానికి చెందిన మహిళను ఇంటి పని చేసేందుకు భార్యాభర్తలిద్దరు నియమించుకున్నారు. కుమార్తెతో కలిసి ఇంటి పని చేసేందుకు వచ్చే మహిళతో రమేష్ వివాహేతర సంబంధం పెట్టుకుని, నాగలక్ష్మిని తరుచూ వేధింపు లకు గురిచేస్తూ పుట్టింటింకి పంపించే వాడు. పని మనిషిని పెళ్ళి చేసు కోవాలని దురుద్దే శ్యంతో కొంత కాలం క్రితం ఎల్ఐసీ బాండ్ అని చెప్పి విడాకులపై రమేష్ నాగలక్ష్మితో సంతకం చేయిం చుకున్నాడు. ఎల్ఐసీ పేరుతో నాగ లక్ష్మితో విడాకులపై సం తకం చేయించు కున్నాడని



తెలుసుకున్న రమేష్ నాగలక్ష్మిని మరింతగా వేధించడం మొదలుపట్టి భౌతికంగా దాడి చేస్తూ చెప్పరాని ప్రదేశాలలో తన్నే వాడని నాగలక్ష్మి పోలీసుల ముందు వాపోయింది. తీవ్రగాయాలైన నాగలక్ష్మిని తల్లిదండ్రులు 108లో చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఔట్ పోస్టు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నారు.

# ముస్లీంల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

- **7 వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**
- **ఇంటూరికి మద్దతు తెలిపిన పలువురు ముస్లీంలు**
- **నాసిరకంగా నిర్మించిన డ్రైనేజిని పరిశీలించిన నాగేశ్వరరావు**



కందుకూరు, మేజర్న్యూస్: ముస్లిం సమాజాన్ని జగన్మోహన్ రెడ్డి కేవలం ఓటు బ్యాంకుగా చూడడం, గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు నిలిపివేయటం తప్ప ఏమి చేయలేదని తెలుగుదేశం పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. ఆదివారం పట్టణంలోని 7వ వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా, విక్కిరాలపేట రోడ్డు, ప్రతిభ డిగ్రీకాలేజీ ప్రాంతాల్లో ముస్లిం సోదరుల ఇళ్లకు వెళ్లి పార్టీ మేనిఫెస్టోను వివరించి ఇంటింటి ప్రచారం నాగేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు ఆప్యాయంగా నాగేశ్వరరావును ఇంటికి ఆహ్వానించి ఈ ప్రభుత్వంలో ఎదురైన ఇబ్బందులు, స్థానిక సమస్యల గురించి చెప్పుకున్నారు. నారా చంద్రబాబు నాయుడు ముస్లింల పక్షపాతి అని, మైనారిటీ కుటుంబాల అభివృద్ధే లక్ష్యంగా దుల్హన్, విదేశీ విద్య, రంజాన్







తోఫా, మైనార్టీ కార్పొరేషన్ రుణాలు, ఇమామ్, మౌజం లకు జీతాలు ఇంకా అనేక పథకాలు అమలు చేశారని నాగేశ్వరరావు వారికి గుర్తు చేశారు. ముస్లిం సమాజాన్ని జగన్మోహన్ రెడ్డి కేవలం ఓటు బ్యాంకుగా చూడడం, గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు నిలిపివేయటం తప్ప ఏమి చేయలేదని నాగేశ్వరరావు విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కందుకూరు పట్టణంలో ముస్లింలకు ఏయే పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో అంకెలతో సహా ఆయన వివరించారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే తల్లికి వందనం, ఆడబిడ్డనిధి, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు భృతి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, రైతులకు ఆర్థిక సహాయం, బీసీలకు రక్షణ చట్టం పథకాల గురించి చెబుతూ, ప్రతి ఇంటికి అందించబోయే లబ్ధిపై హామీ ఇస్తూ, షూరిటీ బాండ్లను నాగేశ్వరరావు అందజేశారు. 7వ వార్డులో నాలుగు నెలల క్రితం నిర్మించిన డ్రైనేజీ కాలువ అప్పుడే దెబ్బతిన్న విషయాన్ని స్థానికులు తెలపగా నాగేశ్వరరావు పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలో నాణ్యత లేకుండా ఇంత దారుణంగా పనులు చేస్తుంటే ఎమ్మెల్యే నిద్రపోతున్నారా అని ఘాటుగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనుచరులు నాసిరకంగా పనులు చేయడం అధికారులు వారికి వత్తాసు పలుకుతూ బిల్లులు చేయడం చూస్తుంటే అందరూ కుమ్మక్కై ప్రజాధనాన్ని దోచుకుంటున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. తనను ఒక కుటుంబ సభ్యుడిగా ఆదరించి, రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని నాగేశ్వరరావు అభ్యర్థించారు. అనంతరం పార్టీ నాయకుడు యూనస్ ఇంట్లో జరిగిన దువా కార్యక్రమంలో నాగేశ్వరరావు పాల్గొనగా మత పెద్దలు ఆయనను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గౌస్ బాషా, రూబీ, ఖాదర్ బాషా, ఖలీల్, యూనిస్, వహీద్, జమీర్, ఖలీల్, బాషావలి, అస్మత్ భాయ్, ఖుద్దుస్, ఫరీద్, కోటేశ్వరరావు, అల్లం వెంకటేశ్వర్లు, చల్లా వెంకటేశ్వర్లు, చంటి, జియావుద్దీన్, కరిముల్లా, ఫాజిల్, మహమ్మద్ అలీ, డాక్టర్ ఖాదర్ బాషా, సలాం, ఫిరోజ్, ఖలీల్, సయ్యద్ బాబు, బాషా, సుభాని, షఫీ, వలి, ఖాదర్ వలీ, నాయబ్ రసూల్ నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, వడ్డేళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాదు, షేక్ మున్నా, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, షేక్ షరీఫ్, ముప్పవరపు వేణు, మచ్చ మనోహర్, గుమ్మ శివ, కల్లూరి శైలజ, అశ్విని సుధారాణి, ఎస్తేరమ్మ, బత్తిన నాగేంద్ర, పొడపాటి రాధ, పార్వతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు
# ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి

కందుకూరు,మేజరన్యూస్: పట్టణంలోని సీపిఐ కార్యాలయంలో సిపిఐ కందుకూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి. బాలకోటయ్య అధ్యక్షతన సిపిఐ శాఖ కార్యదర్శుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామా అంకయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని



దుయ్యబట్టారు. నల్లధనం బయట పెడతానని చెప్పి నోట్లు మార్పిడి చేసిన నరేంద్ర మోడీ సామాన్య ప్రజలను ఇబ్బందులు పెట్టారే తప్ప నల్లధనం బయట పెట్టలేదని ఆయన అన్నారు. ప్రజల ధనాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేశారని ఆయన అన్నారు. వాటిని తిప్పికొట్టే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు చేసిందని ఆయన గుర్తు చేశారు. సిపిఐ శాఖ కార్యదర్శులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేస్తున్న మోసాలను వివరిస్తూ ముందుకు పోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు కే వీరారెడ్డి, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద్ మోహన్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హుస్సేన్,ఎం లక్ష్మీనారాయణ, ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు కల్వకూరి హరిబాబు, శాఖా కార్యదర్శులు నత్తా రామారావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, నీలి శెట్టి నరసయ్య, రవి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దేవాంగులంతా ఐక్యమత్యంతో ఉండాలి




చీరాల, మేజర్ న్యూస్: ఐక్యమత్యంతో దేవాంగులంతా ఉండాలని హంపీ పీఠాధిపతి దయానందపురి మహా స్వామిజీ సూచించారు. దేవాంగ గ్రామ సేనాధిపతుల ఆధ్వర్యంలో దేవాంగ కార్పొరేషన్ ఛైర్మన్ బీరక సురేంద్ర అధ్యక్షతన ఆదివారం స్థానిక బీవీ అండ బీఎన్ హైస్కూల్లో బాపట్ల జిల్లా దేవాంగ సామాజిక వర్గ ప్రజలకు కార్తీక వన భోజన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన దయానందపురి మహా స్వామిజీ భక్తులకు అఈనుగ్రహ భాషణం చేసి ఆశీర్వదించారు. ముందుగా దేవాంగ సమైఖ్యత బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం పలువురు దేవాంగ సామాజిక ప్రముఖులు మాట్లాడుతూ అధిక సంఖ్యలో ఉన్న దేవాంగులకు అసెంబ్లీ సీటును కేటాయిస్తే చేనేత సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సజ్జా హేమలత, డీకే నాగరాజు, సజ్జా వెంకటేశ్వర్లు, సత్రం మల్లేశ్వరరావు, మాడిశెట్టి శివశంకరయ్య, నక్కిన చినరాయుడు, గుత్తి విశ్వేశ్వరరావు, బండ్ల తిరుమలాదేవి, కర్ణ లక్ష్మణరావు, బండారు ఆనందప్రసాద్, కుర్మా రాహుల్జీ, యారాసు అరుణ్‌బాబు, వొలుకుల మోహనరావు, నాగేశ్వరరావు, గుత్తి మోహనరావు, బీరక సురేష్, బండ్ల బాబు, దేవల మనుబ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా సంక్షేమ సంఘం ప్రతినిధులు, నియోజకవర్గంలోని 13

# ఒక్క అవకాశం ఇవ్వండి

- వెలుగొండ ప్రాజక్టు నీరు పొదిలి మండలానికి తీసుకువస్తా
- పొదిలి మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా
- బాబు ష్యూరిటీ,భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల



పొదిలి,మేజర్‌న్యూస్: తనకు ఎమ్మెల్యేగా ప్రజలు ఒక్క అవకాశం కల్పిస్తే వెలుగొండ ప్రాజక్టు నీరు పొదిలి మండలానికి తీసుకొచ్చి త్రాగు,సాగు నీటికి ఇబ్బంది లేకుండా చేస్తానని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే ,నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి కోరారు.ఆదివారం స్థానిక ఏడవవార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో





పాల్గొన్న కందులకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. నాయకులు కందులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా కందుల మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పొదిలి మండలాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. జగన్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటేయాలన్నారు.రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,మాజీ సర్పంచ్ స్వర్ణ గీత,మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి,పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష,రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష,జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,జిల్లా కార్యదర్శులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,పొల్లా నర సింహారావుయాదవ్, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను,మాజీ ఎంపిటిసిలు ఇమాంసాహెబ్,గాలిముట్టి నరసింహారావు,తాతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి,మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం,షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,షేక్ సందానీ,ముల్లా ఖయ్యూం,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ,యూత్ నాయకులు షేక్ కాలేషా,మొహ్మద్,ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి ముక్కెర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సెంటర్ గవర్నమెంట్ స్కీం ద్వారా గ్రామాల్లో ఇప్పటివరకు వచ్చిన పలు రకాల స్కీములు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని ఎంపీడీవో పి.రామకృష్ణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తపాలెం తూమాడు గ్రామాలలో వికాసి భారత సంకల్ప యాత్ర కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ గ్రామంలో 18 రకాల స్కీములు సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చినట్టు ఈ విషయాన్ని గ్రామాల్లో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా గతం లో ఎప్పటికీ ఎంత తేడా ఉందో ఒక లైవ్ ద్వారా సెంటర్ గవర్నమెంట్ కళ్ళకి కనబడే విధంగా చూపించడం గొప్ప విశేషమని ఎంపీడీవో ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పొగాకు తోటలను పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ బాబు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఇటీవల తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పొగాకు తోటలను పరిశీలించడానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు ఆదివారం మండల పరిధిలోని పాలేటిపాడు తుమారు గ్రామాల్లో పొగాకు పంటను పరిశీలించారు. బోర్డు మెంబర్ బోడపాటి బ్రహ్మయ్య, ప్రాంతీయ అధికారి లక్ష్మణ రావు, టంగుటూరు వేయడం నిర్వహణ అధికారి ఏ.శ్రీనివాస రావు, సీనియర్ గ్రేడింగ్ అధికారి జి.సిద్ధరాజు, పొగాకు రైతులు మీరు వెంట ఉన్నారు. రైతులకు పొగాకు నిల్వ నీళ్లు ఉండ బయటికి పంపించాలని పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.



## మానవ హక్కులపై అవగాహన

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమం పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కనిగిరి మున్సిపాలిటీ ఛైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మనుషులందరికి పుట్టుకతోనే స్వేచ్ఛ, స్వీయ భద్రత, భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి మనిషికి హక్కుగా ఉంటాయని స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాశం పిచ్చయ్య మాట్లాడుతూమానవ హక్కులను ఉల్లంఘించిన వారికి చట్ట ప్రకారం శిక్ష పడుతుందన్నారు. భ్రూణహత్యలు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, దళితులపై దాడులు జరగకుండా అడ్డుకున్నప్పుడే మానవ హక్కులను పరిరక్షించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవి చంద్ర, న్యాయవాది షాహిద్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైల క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని భక్తులు వివిధ జిల్లాల నుండిఆదివారం నాడు శ్రీశైల క్షేత్రానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా దోర్నాల శ్రీశైలం రోడ్డు నందు భారీగా వాహనాలు ఆగి భక్తులతో కిటకిటలాడాయి. అదేవిధంగా దోర్నాల గణపతి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద భారీగా వాహనాలు ఆగాయి. దీనితో భద్రతా చర్యలలో భాగంగా హైవే పోలీసులు భద్రతా చర్యలు చేపట్టి వాహనాలను ఒక క్రమ పద్ధతిలో ప్రయాణించే విధంగా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా దోర్నాల ఎస్సై అంకమ్మరావు మాట్లాడుతూ భక్తులు ఘాట్ రోడ్డు నందు క్రమ పద్ధతిలో ప్రయాణించాలని అధిక వేగంతో పోరాదని, అదేవిధంగా వాహనాలను ఓవర్టేక్ చేయకుండా ఒకే వైపున ప్రయాణించాలని వాహనదారులకు ఎస్సై సూచనలు చేశారు.



## వైభవంగా షిరిడీ సాయిబాబా 23వ వార్షికోత్సవ వేడుకలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతల పాడులో ఆదివారం వైభవంగా శ్రీ షిరిడి సాయి మందిరం నందు సాయిబాబా 23వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగినవి. పారిశ్రామిక వేత్త మట్ట రాధాకృష్ణమూర్తి ధనలక్ష్మి దంపతులుచే ప్రార్ధిష్టింపబడిన సాయిబాబాకు వారి కుమా రుడు కోడలు లైన మట్టా వెంకట మురళీకృష్ణ, వెంకట రాధ కుమారి దంపతులు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వి.సూర్యప్రకాశరావు, వి.సుబ్రహ్మణ్యం, వి నాగ సాయి కృష్ణ చర్మంలచే నోములు గణపతి పూజ సాయిబాబాకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన వేడుకలు నిర్వహించారు. వందలాదిమంది భక్తులు ఈ వేడుకలలో పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్లు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ ఆలయంలో ఆదివారం భక్తిలో అధిక సంఖ్యలో చేరుకొని అమ్మవారికి మొక్కలు చెల్లించారు. భక్తులకు కోరిన కోరికలు తీర్చే తల్లి పోలేరమ్మంటూ ఆలయం చెట్టు ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం వచ్చిన భక్తులందరికీ ఆలయ కార్యనిర్వనాధికారి ఆర్.శివ శంకర్ తెలిపారు.



## ప్రారంభానికి ముస్తాబైన చీమకుర్తి మున్సిపల్ కార్యాలయ భవనం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలో రూ.2.59 కోట్లతో మున్సిపల్ కార్యాలయ నూతన భవనాన్ని నిర్మాణం చేపట్టామని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలిపారు. త్వరలో మున్సిపల్ కార్యాలయం నూతన భవనం ప్రారంభోత్స వానికి ముస్తాబైంది. భవనంలో మున్సిపల్ కమిషనర్‌కు చాంబర్ మరియు మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కు చాంబర్ ఉంటాయని, ప్రత్యేకంగా కౌన్సిల్ సమావేశం హాలు, ఇంజనీరింగ్ సెక్షన్ విభాగం, టౌన్ ప్లానింగ్ సెక్షన్, షరాఫ్ (ట్రెజరీ) విభాగం, ప్రజారోగ్య విభాగం, జనన,మరణ ధృవీకరణ పత్రాలు అందజేసే విభాగం, పరిపాలన విభాగం, అకౌంట్స్ సెక్షన్ విభాగం తదితర విభాగాలకు గదులు కేటాయించటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలిపారు.



## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



పొదిలి,మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామానికి చెందిన స్వాములు ఆదివారం స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో ఇరుముడులు కట్టుకొని శబరిమలకు బయలుదేరారు.ఈ సంధర్భంగా కంబాలపాడు మాజీ సర్పంచ్,నగర పంచాయతీ బిసి సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్‌యాదవ్ స్వాములకు పూలమాలలు వేశారు. శబరిమల ప్రయాణం అయ్యప్ప స్వామి ఆశిస్సులతో దిగ్విజయంగా జరాలని ప్రర్థించారు. శబరిమలకు బయలు దేరిన వారిలో పులిగొర్ల సురేష్, రంగనాయకులు, బలగాని శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## మాలధారణ స్వాములకు భోజన వితరణ అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మాలధారణ స్వాములకు పట్టణానికి చెందిన ప్రముఖులు జిలకర నారాయణమూర్తి అంజనీదేవి దంపతులచే ఆదివారం భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వ రస్వామి దేవస్థానం పీఠం నందు ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు జిలకర నారాయణమూర్తి అంజనీదేవి బిక్షవసతి కల్పించగా పీఠం గురుస్వాములు బిక్షదాత నారాయణమూర్తి దంపతులను స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి అభినందనలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు, పట్టణ ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.





## 'నందీశ్వరునికి' పంచామృతాభిషేకం

ఒంగోలు, మేజర్‌న్యూస్: పవిత్ర కార్తీకమాస సందర్భంగా శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలోని నందీశ్వరునికి శాస్త్రోక్తంగా అత్యంత వైభవోపేతంగా పంచామృతాభిషేకం, భస్మ, చందన, హరిద్ర, కుంకుమాభిషేకం, మహా మంగళ హారతి కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శంకరమంచి రామకృష్ణ, శంకరమంచి ప్రసాద శాస్త్రి అర్చకబృందం యాజ్ఞీకంలో నిర్వహించారు. ఈ శైవ క్షేత్రంలో నిత్య కార్యక్రమంగా జరుగుతున్న మహాగణపతి పూజ, శ్రీఅన్నపూర్ణాదేవి అమ్మవారికి కుంకుమార్చన, స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అనంతరం జరిగిన నందీశ్వరుని అభిషేక కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాధరావు కార్యనిర్వహణ అధికారి డి.రజనీకుమారి, ధర్మ కర్తల మండలి సభ్యులు కుర్రా ప్రసాద్‌బాబు, వైయస్సార్సీపి నాయకులు బేతంశెట్టి, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నేను లంచాలు తీసుకోలేదు..!

పార్టీ ఫండ్ మాత్రమే తీసుకున్నా

రాజకీయాల కోసం మా ఆస్తులు కరిగిపోయాయి

మీడియాతో ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో మళ్లీ బంపర్ మెజార్టీతో గెలుస్తామని మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి ధీమాను వ్యక్తం చేశారు. ఆదివారం ఒంగోలులోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పలు విషయాలు మాట్లాడారు. తెలుగు దేశం, జనసేన పార్టీలు నైతికతలేని పార్టీలు అని విమర్శ చేశారు. తెలంగాణలో టిడిపి కాంగ్రెస్‌కు మద్దతు, జనసేన బిజేపికి మద్దతు పలికాయి. ఏపీలో మాత్రం టిడిపి, జనసేన పొత్తులో ఉన్నాయి. అక్కడ అలా, ఇక్కడ ఇలా పొత్తులు పెట్టుకోవడం ఏమిటనీ ప్రశ్నించారు. అందుచేతనే ప్రజల్లో ఆ పార్టీల మీద నమ్మకం లేదన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపి ఒంటరిగానే బరిలోకి దిగుతుందని అన్నారు. ప్రజల ఆశీస్సులతో మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి కావడం ఖాయమని స్పష్టం చేశారు. అదే విధంగా ఒంగోలులో గత మెజార్టీ కన్నా బంపర్ మెజార్టీతో నా విజయం తథ్యం అని ధీమాను వ్యక్తం చేశారు. నేను మాట్లాడిన మాటలను మీడియా వక్రీకరించిందన్నారు. తెలంగాణ ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్ పెట్టానని చెప్పడం వెనుక మర్మమేమి లేదన్నారు. తమాషాగా మాట్లాడుకున్న మాటలే తప్పా, ఎవ్వరూ బెట్టింగులు పెట్టలేదని వివరణ ఇచ్చారు. గత ఎన్నికల్లో నా వియ్యంకుడు ఎన్నికలు ఖర్చు పెట్టాడు, ఇప్పుడు కూడా నా వియ్యంకుడే పెడతాని స్పష్టం చేశారు. నేను రాజకీయాల్లో స్వతహాగా సంపాధించుకుంది ఏమి లేదని బాలినేని తెలిపారు. టిడిపి హాయంలో గుండ్ల కమ్మ ప్రాజెక్టును పట్టించుకోకపోవడం వలనే ఇప్పుడు ఈ దుస్థితి వచ్చిందని అన్నారు. విపక్షాలు ప్రభుత్వంపై ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు జగన్ పక్షానే ఉన్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రకాశం జిల్లాలో ఒక సీటు ఎక్కువగా గెలుపించుకుంటామని బాలినేని ధీమాను వ్యక్తం చేశారు. ఒంగోలులో పార్టీ క్యాడర్ కలిసికట్టుగా పని చేయాలని సూచించాను తప్పా నా వ్యాఖ్యల్లో ఎలాంటి మర్మం లేదని బాలినేని స్పష్టం చేశారు. గత మెజార్టీ కన్నా ఎక్కువ మెజార్టీతో వచ్చే ఎన్నికల్లో ఒంగోలులో గెలుస్తామని బాలినేని ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, నాయకులు శంకర్, కార్పొరేటర్లు, ఉన్నారు.

## రాష్ట్రస్థాయి టోర్నమెంట్ ఏర్పాటు అభినందనీయం : ఎమ్మెల్యే ఏలూరి





మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు లాంటి గ్రామీణ ప్రాంతంలో నూతన క్రీడ షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని బాపట్ల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.మార్టూరులోని స్థానిక వివేకానంద నెక్స్ట్ జెన్ పాఠశాలలో 42వ రాష్ట్రస్థాయి అండర్ 19 షూటింగ్ బాల్ బాలబాలికల పోటీలు ఆదివారం ముగిశాయి. బాలుర విభాగం నుండి బాపట్ల జిల్లా జట్టు,గుంటూరు జిల్లా జట్లు ఫైనల్‌కు చేరాయి. ఈ రెండు జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ హోరా హోరిగా ఆసక్తికరంగా జరిగింది. చివరకు 15-14 స్కోర్‌తో బాపట్ల జిల్లా జట్టు విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది.ద్వితీయ స్థానం గుంటూరు జిల్లా జట్టు,తృతీయ స్థానం నెల్లూరు జిల్లా జట్టు సాధించాయి.టోర్నమెంట్ విజేత అయిన బాపట్ల జిల్లా జట్టులో వివేకానంద నెక్స్ట్ జెన్‌కు చెందిన ముగ్గురు క్రీడాకారులు పాల్గొని జట్టు విజయంలో కీలకపాత్ర సాధించడం విశేషం. బాలికల విభాగం నుండి గుంటూరు,శ్రీకాకుళం జట్లు ఫైనల్స్ కు చేరగా గుంటూరు జిల్లా జట్టు తొలి బహుమతి సాధించింది.శ్రీకాకుళం జట్టు ద్వితీయ స్థానం, అనకాపల్లి జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించాయి. విజేతలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల జిల్లా అధ్యక్షులు బాబురావు, ఉపాధ్యక్షులు వేలూరి కృష్ణమూర్తి మెడల్స్, కప్‌లు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ క్రీడల వలన దేహధారుడ్యంతో పాటు జీవితంలో కష్టనష్టాలను, అపజయాలను ఎదుర్కొనే శక్తి వస్తుందని విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా ఒక గంట పాటు క్రీడల్లో పాల్గొనాలన్నారు. మార్టూరు లాంటి గ్రామీణ ప్రాంతంలో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులకు సదుపాయాలు ఏర్పాటు చేసి వ్యయ ప్రయాసల కోర్చిన వివేకానంద డైరెక్టర్ వేలూరి కృష్ణమూర్తిని ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్దిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై స్వామివారికి పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు, ఇతర దేవతా మూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణచేసి దేవస్థానం ప్రధానఅర్చకులు యం.సత్యనారాయణశర్మ యం.ప్రసాదుశర్మ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం కళామండపంలో గోమాతను పూజించి గోపూజ కార్యక్రమం నిర్వహించి తదుపరి దేవస్థానం వారి అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవెద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం కార్తీక మాసం సందర్భంగా భక్తులు కార్తీకదీపాలు వెలిగించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.రమణారెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు యం.మధుసూధనరావు, నల్లమడుగుల యంపిటిసి ముదుమాల ఆర్.నారాయణరెడ్డి, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# బాలినేనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

బెట్టింగ్, అవినీతి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలి

మీడియాతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి డిమాండ్




ఒంగోలు, మేజర్‌న్యూస్: బెట్టింగ్, అవినీతికి పాల్పడ్డానని స్వయంగా చెప్పిన మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలులోని డిసీసీ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ కమిటీ సమావేశంలో ఈదా విలేకరులతో మాట్లాడారు. అధికార పార్టీ మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఎన్నికలపై బెట్టింగ్‌లు పెట్టానని పబ్లిక్‌గా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. తానే బెట్టింగ్‌లకు పాల్పడినట్లు బహిర్గతంగా చెప్పిన బాలినేనిపై పోలీసులు విచారణ చేయించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మంత్రిగా ఉన్న సమయంలో అవినీతికి పాల్పడ్డానని స్వయంగా ప్రకటించిన బాలినేనిపై చర్యలు తీసుకోవాలి, స్పీకర్ సుమోటోగా తీసుకొని విచారణ చేయించాలని కోరారు. బాలినేని అవినీతికి పాల్పడకపోతే భారీ బడ్జెట్‌తో సినిమా తీస్తానని చెప్పడం ఆయన అవినీతికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ఒంగోలు ప్రజలు ఆలోచించుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో బాలినేనికి గుణ పాఠం చెప్పాలని, పేదల పార్టీ కాంగ్రెస్‌ను ఆదరించాలని ఈదా కోరారు. బిజేపి నాయకురాలు యామిని మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. స్కాంములకు కేరాఫ్ బిజేపి అని ముందు తెలుసుకో అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, దర్శి ఇన్‌చార్జ్ కొండారెడ్డి, మార్కాపురం ఇన్‌చార్జ్ అన్వీర్, జిల్లా ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి ఆదినారాయణరెడ్డి, మండల అధ్యక్షులు తెలగాలపూడి బుజ్జి, కొప్పోలు సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలతో పేదల జీవితాల్లో ఆర్థిక వెలుగులు

– బిజెపి అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ –



ఒంగోలు, మేజర్‌న్యూస్: వికజిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఒంగోలు మండల పరిధిలోని బొడ్డులూరివారిపాలెంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏర్పాటు చేసిన సభలో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లాడారు. దేశ వ్యాప్తంగా గ్రామాల రూపురేఖలు మారుస్తూ, పేదల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడి అద్భుత పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మోడీ తొమ్మిదేళ్ళ అద్భుత పాలన ప్రపంచానికి ఆదర్శంగా మారిందన్నారు. దేశం ప్రగతి పథంలో ప్రయణిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగ్గెమ్ శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, మిరియం శ్రీనివాసరావు యాదవ్, శీనివాసరావు, స్థానిక పార్టీ నాయకులూ పాల్గొన్నారు.